



ఇదేంటి బాస్?

రాష్ట్రంలో ప్రభుత్వం మారినా కొందరు పోలీసుబాస్‌ల వ్యవహారశైలి మారడం లేదు. గత వైసీపీ ప్రభుత్వ వాసనలతోనే ఇంకా వ్యవహరిస్తుండడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. దీనికి నిలువెత్తు ఉదాహరణే సీఐలు, ఎస్‌ఐల పోస్టింగ్‌ల వ్యవహారం. గత ప్రభుత్వంలో వైసీపీ ముఖ్యులు చెప్పినట్టల్లా తలూపిన కొందరు సీఐలు, ఎస్‌ఐలకు కొత్త ప్రభుత్వంలోనూ కీలక పోస్టులు దక్కగా, నిబంధనల ప్రకారం పనిచేసి సమర్థులుగా పేరు తెచ్చుకొన్న మరికొందరికి వీఆర్ బహుమానంగా ఇవ్వడం విమర్శలకు గురవుతోంది. ఇలా జరుగుతుందని బలవంతంగా వీఆర్‌లో ఉన్న పోలీసులకు అర్థం కావడం లేదు.



- పోలీస్‌శాఖలో గందరగోళంగా బదిలీల వ్యవహారం
- గత ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించిన కొందరికి ఏరికోరి పోస్టింగ్‌లు
- సమర్థవంతంగా పనిచేసిన మరికొందరికి పోస్టింగ్‌లు లేకుండా వీఆర్‌లోకి..
- ఉమ్మడి తూ.గో. జిల్లాలో 15మందికిపైగా వీఆర్‌లో కొనసాగుతోన్న సీఐలు
- 60మందికిపైగా ఎస్‌ఐలూ వీఆర్‌లో: ఏలూరు డీఐజీ పరిధిలో అత్యధికంగా తూ.గో.లోనే..
- ఒకపక్క పోలీసు బదిలీల్లో పారదర్శకతకు పెద్దపీట వేయాలని ప్రభుత్వం ఆదేశాలు
- కానీ కిందిస్థాయిలో కొందరు బాస్‌లు ప్రత్యేక ఆసక్తులతో పోస్టింగ్ నిర్ణయాలు
- మూడునెలలుగా అనేకమంది సీఐ, ఎస్‌ఐలకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా ఇంకా వీఆర్‌లోనే..
- మెట్టతో సహా కాకినాడ సిటీ, రామచంద్రపురం, పెద్దాపురంల్లో పోస్టింగ్‌లపై విమర్శలు

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

పోలీసుబదిలీల్లో సమర్థతకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించినా కిందిస్థాయిలో కొందరు కీలక పోలీసుబాస్‌లు మాత్రం తమకు నచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటుండడం అనుమానాలకు తావిస్తోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడునెలలుగా 15మందికిపైగా సీఐలు, 60మందికిపైగా ఎస్‌ఐలను వీఆర్‌లో ఉంచేశారు. వీరిలో అనేకమందికి ఏ వివాదాలతో సంబంధం లేకపోవడం విశేషం. మరికొందరికి కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు సిఫార్సు లేఖలు కూడా ఇచ్చారు.

అప్పుడు చెలరేగిపోయినా సరే..

పోలీసుశాఖలో అధికారుల బదిలీల వ్యవహారం గందరగోళంగా మారింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పలువురు సీఐ, ఎస్‌ఐలకు ఎందుకు పోస్టింగ్ ఇస్తున్నారో, ఎందుకు వీఆర్‌లో ఉంచుతున్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో వైసీపీకి అడ్డంగా కొమ్ముకాసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారికి కీలకస్థానాల్లో పోస్టింగ్‌లు లభించగా అప్పట్లో వేధింపులు, ఇబ్బందులకు గురై లూప్‌లైన్‌లో ఉన్నవారికి కీలక పోస్టింగ్‌లు దక్కడంలేదు. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా చెలరేగిన వారికే మళ్లీ ప్రాధాన్యత లభిస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనివెనుక కొందరు పోలీసు ఉన్నతాధికారులు, వారి వ్యక్తిగత సహాయకుల పాత్ర ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీరు ప్రత్యేక శ్రద్ధతో విమర్శలు ఎదుర్కొంటున్న వారికి మంచి పోస్టింగ్‌లు ఇప్పించి, కొందరిని ఏకారణం లేకుండా వీఆర్‌కే పరిమితం చేయడంలో చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీని వెనుక ఏలూరు రేంజ్ పరిధిలో కీలక అధికారి కార్యాలయంలో కొందరు ఉన్నట్టు చర్చ జరుగుతోంది.

వివాదాలు లేకున్నా పోస్టింగ్ ఇవ్వరేం?

కాకినాడలో పనిచేస్తున్న ఓ ఇద్దరు సీఐలను అకస్మాత్తుగా వీఆర్‌కు పంపించేశారు. కానీ వీరిపై ఎలాంటి వివాదాలు లేవు. ఇందులో ఒకరికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవల స్పెషల్‌బ్రాంచ్‌కు పంపాల్సి ఉన్నా పోస్టింగ్ ఇవ్వకుండా తొక్కిపెట్టడం విశేషం. మరికొందరు సీఐలను మూడునెలలుగా వీఆర్‌లో ఉంచి పోస్టింగ్‌లు ఇవ్వకపోవడంపై ఉమ్మడి తూ.గో.జిల్లాలో అధికార పార్టీ నేతలే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లా మెట్టప్రాంతం, కాకినాడ నగరం, పరిసర ప్రాంతాల్లో జరిగిన పోస్టింగ్ వ్యవహారాలు చర్చనీయాంశంగా మారాయి. ఇందులో భారీగా డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెట్ట ప్రాంతానికి కేంద్రంగా ఉన్న ఒక సర్కిల్‌లో సీఐగా పనిచేసిన అధికారి గత వైసీపీపాలనలో చెలరేగిపోయారు. అలాంటి సీఐకి అదే ప్రాంతానికి చేర్చి ఉన్న సర్కిల్‌లో సీఐగా పోస్టింగ్ ఇవ్వడం తీవ్ర దుమారం రేపుతోంది. అతడు గతంలో పనిచేసిన ప్రాంతాల్లో తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాంటి వ్యక్తికి ప్రభుత్వం మారినా అధికారులు పోస్టింగ్ ఎలా ఇచ్చారనే చర్చ జరుగుతోంది. కాకినాడ నగరంలోని ఓ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా పనిచేసిన అధికారి గతంలో ఓ మహిళను ఈడ్చుకువెళ్లి పోలీసు జీపులో పడేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. అతను అప్పట్లో అధికార వైసీపీకి అనుకూలంగా పనిచేసినట్లు పక్కా ఆధారాలు ఉన్నాయి. ఇతడికి ప్రభుత్వం మారాక కూడా కాకినాడ నగరానికి సమీపంలోని ఓ పట్టణ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా పోస్టింగ్ ఇచ్చారు. గతంలో కాకినాడ నగరంలో పనిచేసిన సీఐ అనేక ఆరోపణలు ఎదుర్కొనగా, కూటమి ప్రభుత్వం రాగానే బదిలీ చేశారు. తిరిగి నెలలు గడవకుండానే మరో కీలక విభాగంలో సీఐ పోస్టింగ్ దక్కించుకున్నారు. కాకినాడ నగరంలోనూ, నగరానికి చేర్చి ఉన్న సీఐల పోస్టింగ్ వ్యవహారంలో రూ.10 లక్షలనుంచి రూ.15లక్షల వరకు భారీగా సొమ్ములు చేతులు మారాయి. రియల్ ఎస్టేట్ వ్యవహారాలు అధికంగా జరిగే ఓ స్టేషన్ ఎస్‌హెచ్‌వో, మరో సర్కిల్ పోస్టింగ్ విషయంలో రూ.25లక్షలకు పైగా చేతులు మారినట్లు సమాచారం. మరోపక్క తమకు నచ్చనివారికి వైసీపీ ముద్ర వేసి పోస్టింగ్‌లు దక్కకుండా కొందరు అధికారులు చక్రం తిప్పారు. కాకినాడ జిల్లాలో మెట్టప్రాంతానికి చెందిన ఒక ఎమ్మెల్యే ఓ సీఐకి పోస్టింగ్ కోసం మూడు నెలలుగా పోరాటం చేస్తున్నారు. సదరు అధికారి గతంలో వైసీపీ నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు అతడికి పోస్టింగ్ ఇవ్వకుండా వీఆర్‌లో ఉంచారు. ప్రస్తుతం ఏలూరు రేంజ్ పరిధిలో 48మంది సీఐలు వీఆర్‌లో కొనసాగుతున్నారు. ఇందులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 15మంది, ఉమ్మడి పశ్చిమలో 18మంది ఉన్నారు. వీరిలో అనేకమంది సమర్థులు, ఏవివాదాలు లేకపోయినా వీరికి పోస్టింగ్ ఇస్తే తమకు ప్రయోజనం ఉండదనే కారణంతో వైసీపీ ముద్ర వేయడం విశేషం.

ఇదేం గందరగోళమో..

సామర్లకోటలో ఎస్‌హెచ్‌వోగా నియమితులైన సీఐ విషయంలో ఆరోపణలు రావడం, ఉన్నతాధికారులు సీరియస్ కావడంతో రోజుల వ్యవధిలోనే అతడిని మార్చివేయడం పోస్టింగ్‌ల్లో గందరగోళానికి నిదర్శనంగా నిలుస్తోంది. కొందరు బాస్‌లు సమర్థత కాకుండా ఇతర అంశాలు చూస్తుండడంవల్ల గందరగోళంతో పోస్టింగ్‌లు నవ్వులపాలవుతున్నాయనే చర్చ జరుగుతోంది. బదిలీలను గతంలో ఒకటి లేదా రెండు డీవోలతో పూర్తి చేసేవారు. కానీ ఇప్పుడు విచిత్రంగా ఎవరికి వారికే ప్రత్యేక డీవో లేదా అటాచ్‌మెంట్ ఇచ్చి పంపించడం లేదా మౌఖిక ఉత్తర్వులతో కొత్త ప్రదేశాల్లో చేరమని చెప్పడం వంటి వ్యవహారాలు జరుగుతున్నాయి. ఇటీవల రామచంద్రపురం ఎస్‌ఐ నియామకం వ్యవహారం కూటమి ప్రభుత్వంలో ఓ మంత్రి, ఎమ్మెల్యే మధ్య చిచ్చుకు దారితీసింది. గత వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా చెలరేగి టీడీపీ నేతలపై కేసులు పెట్టిన సదరు ఎస్‌ఐకి పోస్టింగ్ రావడం దుమారం రేపడంతో అప్పటికప్పుడు అతడిని వీఆర్‌కు పంపారు. ఎస్‌ఐల నియామకంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 60మంది వరకు ఇంకా వీఆర్‌లో ఉన్నారు. వీరిలో ఒక్క కాకినాడ జిల్లాలోనే 25మంది వరకు ఉన్నారు.

భయం భయం



చిరుత సంచారంతో కళ తప్పిన నర్సరీలు

మొన్నటిదాకా దివాన్‌చెరువు అటవీ ప్రాంతంలో సంచరించిన చిరుతపులి ఇప్పుడు కడియం మండల ప్రజలను హడలెత్తిస్తోంది. కడియం మండలంలోని బుర్రిలంక సమీపంలో చిరుతపులి పాదముద్రలను గుర్తించిన అటవీ శాఖ అధికారులు సీసీ కెమెరాలు, బోనులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిత్యం పర్యాటకులు, కొనుగోలుదారులు, రైతులు, కార్మికులతో కళకళలాడే నర్సరీలు కళతప్పాయి. చిరుతపులి తిరుగుతోందనే ప్రచారంతో మొక్కలు ఎగుమతి, దిగుమతి చేసే జట్టు కూలీలు, పనులు చేసే కార్మికులు నర్సరీలకు రావడానికి జంకుతున్నారు.

(వార్త 7లో)



పులిని బంధించేందుకు తెచ్చిన బోను

ప్రసవాల లక్ష్యాలు పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం అర్బన్/రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 25: జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో నిర్దేశిత లక్ష్యాల మేరకు గర్భిణుల ప్రసవాలను పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. బుధవారం ఆమె కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్‌సీల పరిధిలో డెలివరీ కేసులు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటి సందర్శన సమయంలో హైరిస్క్ గర్భిణులను గుర్తించాలని, ఇలాంటి కేసుల విషయంలో వాటిని వైద్యులు వ్యక్తిగతంగా సందర్శించాలన్నారు. డెలివరీకి వారం ముందుగానే సంబంధిత ఆసుపత్రుల్లో చేర్పించి వైద్య సేవలు అందించాలన్నారు. ఇమ్యూనైజేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.



ధవళేశ్వరం పీహెచ్‌సీ పరిధిలో ఎక్కువ డెలివరీ కేసులు నమోదు కావడానికి అక్కడి మెడికల్ ఆఫీసర్ పనితీరే నిదర్శనమన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఆస్పత్రు ల్లో డెలివరీ కేసుల నెలవారీ డేటా అనాలిసిస్ చేయలన్నారు. వైద్యుల సమ్మె కారణంగా అత్యవసర కేసుల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఇటువంటి సందర్భాల్లో ప్రజల ప్రాణాలు కాపాడడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. 108, 104 ద్వారా ఏఏ కేసులకు సేవలు అందించారో నివేదిక అందజేయాలన్నారు. జిల్లాలు, ప్రాంతాల వారీగా గుర్తించిన వ్యాధుల వివరాలను అందజేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని, ఆ మేరకు నివేదిక అందజేయాలని కోరారు. సమావేశంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఎన్‌పీ పద్మశ్రీ, డిప్యుటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వసుంధర, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.లక్ష్మీసూర్యప్రభ, ఐసీడీఎస్ పీడీ కె.విజయకుమారి, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రియాంక, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా రవాణా అధికారిగా సురేష్



రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 25: జిల్లా రవాణా అధికారిగా ఆర్.సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బాపట్ల డీటీవోగా పని చేస్తున్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడి డీటీవో కృష్ణారావును ఏలూరు డీటీవోగా బదిలీ చేశారు. ఇక్కడ ఎంవీఐగా పనిచేస్తున్న రంగనాయకులును జంగారెడ్డిగూడెం బదిలీ చేశారు. ఆయన స్థానంలో జగ్గయ్యపేటలో ఎంవీఐ ముళ్లపూడి రవికుమార్‌ను నియమించారు. జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న పెన్సిల్ బాబును కాకినాడ కార్యాలయానికి బదిలీ చేసి, ఆయన స్థానంలో అక్కడి ఏవో సత్తిబాబును ఇక్కడ నియమించారు.

వచ్చే నెల 3 నుంచి 21 వరకు

'టెట్' పరీక్షలు

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్)-2024ను అక్టోబరు 3 నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. ఉదయం 9.30 నుంచి 12గంటల వరకు సెషన్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు సెషన్-2 పరీక్షలు రాజమహేంద్రవరం లూథర్‌గిరిలోని రాజీవ్‌గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాలలోని అయాన్ డిజిటల్ జోన్‌లో జరుగుతాయన్నారు. సుమారు 8వేల మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. హాల్ టికెట్ వెనుక భాగంలో సూచించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. పరీక్షల నిర్వహణకు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారని డీఈవో చెప్పారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు

14,459 ఓటర్ల నమోదు

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 25: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు 14,459 ఎమ్మెల్సీ ఓటర్లు నమోదు చేశారు. వచ్చే నెల 15వ తేదీ వరకు నమోదు కొనసాగిస్తారు. మొత్తం 116 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం డివిజన్‌లో 2,414 ఓటర్లకు 2,366 అప్రూవ్ చేశారు.



డీఎస్పీలు, సీఐలు, ఎస్‌లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ కిషోర్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

ఉపేక్షించొద్దు

- మహిళలపై జరిగే నేరాలపై దృష్టి పెట్టండి
- సైబర్ నేరాలను అరికట్టాలి
- ఎస్పీ నరసింహ కిషోర్

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): 'సైబర్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి సారించండి... మహిళలపై జరిగే నేరాలు, వేధింపుల విషయంలో ఉక్కుపాదం మోపండి' అని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశించారు. బుధవారం ఆయన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్థిక నేరాలను అరికట్టే క్రమంలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీసుల పట్ల ప్రజల్లో విశ్వాసం, గౌరవం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విచారణలో ఉన్న కేసుల పురోగతిపై తగిన దృష్టి పెట్టడంతో పాటు నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టుకు సాక్ష్యాధారాలు సమర్పించే విషయంలో అప్రమత్తంగా పని చేయాలన్నారు. నైట్ బీట్‌ల సంఖ్యను పెంచడంతో పాటు సరైన రీతిలో పెట్రోలింగ్ జరిగేలా చూసుకోవాలన్నారు. అసాంఘిక వ్యక్తులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మైనర్ల డ్రైవింగ్, ఇష్టానుసారం ద్విచక్ర వాహనాలు నడపడం, బైక్‌లకు... ముఖ్యంగా బులెట్‌లకు పెద్ద పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లు బిగించడం, డ్రంకెన్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ వంటి వాటిపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాల వల్ల దుష్పరిణామాలు, మహిళలను గౌరవించడం తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అనంతరం కేసుల దర్యాప్తులో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

వయసు 33.. దొంగతనం కేసులు 44

- దొంగల ఆటకట్టించిన 'తూర్పు' పోలీసులు
- 400 గ్రాముల బంగారం, ఓ యాక్టివా స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ

- 7లో



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నిత్యావసరాల ధరలు నియంత్రించాలి

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ 'థాలీ బజావో' కార్యక్రమం

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 25: రాష్ట్రంలోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీడబ్ల్యూసీ నాయకుడు గిడుగు రుద్రరాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట 'థాలీ బజావో' పేరిట కాంగ్రెస్ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉల్లిపాయలు, నూనె, బియ్యం వంటి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యులతో పాటు మధ్యతరగతి ప్రజలు కూడా బతకలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ జాయింట్ సెక్రటరీ అరిగెల అరుణకుమారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, నాయకులు బాలేపల్లి మురళీధర్, బోడా వెంకట్, వడియార్, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించకపోవడం నేరం

పీడీజే గంధం సునీత




రాజమహేంద్రవరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్, కార్లు నడిపేవాళ్లు సీటు బెల్టు ధరించకపోవడం చట్టరీత్యా నేరమని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు బుధవారం ఆమె హెల్మెట్‌లను ఉచితంగా అందజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ ధరించాల్సిన అవశ్యకతపై అవగాహన కల్పించారు. వాహన చోదకులు హెల్మెట్, సీటు బెల్టు ధరించడం అలవాటు చేసుకోవాలని, బాధ్యతగా గుర్తెరగాలన్నారు. చిన్నపాటి అశ్రద్ధ, నిర్లక్ష్యం కుటుంబంలో పెద్ద అలజడికి కారణం అవుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. శ్రమ ఎప్పటికీ విఫలం కాదని, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులకు హితబోధ చేశారు. కార్యక్రమంలో డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి కె.ప్రకాశ్‌బాబు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు, యూబీఐ రీజనల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, డిప్యూటీ ఆర్‌హెచ్ డి.రామ్మోహన్‌రావు, సీనియర్ మేనేజర్లు కె.హుస్సేన్, టి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తగ్గేదేలే!

ఉల్లి ఘాటు

- ఇష్టారాజ్యంగా ధరలు
- నాణ్యత కలిగిన ఉల్లి కిలో రూ.70
- రైతు బజార్లలో కిలో రూ.50
- నాసిరకం పాయల అమ్మకాలు
- అయినా పట్టించుకోని అధికారులు
- మోసపోతున్న ప్రజానీకం



రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 25: ఉల్లి ధరలతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. కొండెక్కిన ధరలు ఏ మాత్రం దిగిరాక ఆందోళన చెందుతున్నారు.. గత కొంత కాలంగా పెరుగుతూనే ఉండడంతో మార్కెట్లో ఉల్లిపాయలు కొనాలంటే అమ్మో అంటున్నారు. తప్పని పరిస్థితుల్లో కిలో, రెండు కిలోలు కొనుగోలు చేస్తున్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం విదేశాలకు ఉల్లిపాయలను ఎగుమతి చేసుకోవడానికి అనుమతులిచ్చినట్టు జరుగుతున్న ప్రచారం హోల్‌సేల్ మార్కెట్‌ను మరింత ప్రభావితం చేస్తోంది. ఈ ప్రచారం రిటైల్ మార్కెట్‌ను ఒక కుదుపు కుదిపే అవకాశం ఉంది. మహారాష్ట్ర నుంచి కొత్త ఉల్లిపాయలు మార్కెట్లోకి వస్తే ధరలు తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు ఊరిస్తున్నా ఇప్పటి వరకూ అక్కడి నుంచి ఒక్కపాయ కూడా మార్కెట్‌కు చేరలేదు. మరోవైపు కర్నూలు ఉల్లిపాయలు మార్కెట్‌ను అందుకోలేదు. దీంతో మార్కెట్‌లో ఉల్లి ధరల మోత మోగుతోంది. రైతు బజార్లలోనే మీడియం క్వాలిటీ కిలో రూ.50 అమ్ముతున్నారు. ఇక బహిరంగ మార్కెట్లో ధరలు చూస్తే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఒక్కొక్కరు ఒక్కో లెక్కన రేటు చెప్తున్నారు. నాగులాచెరువు బజార్, కంబాలచెరువు, ఐఎల్‌టీడీ సెంటర్, రంభ ఊర్వశి మార్కెట్, వీఎల్ పురం వంటి సెమీ మార్కెట్లలో టైమింగ్‌ను బట్టి రేటు పెడుతున్నారు. కొందరు కిలో రూ.70కి అమ్ముతుంటే... మరికొందరు రూ.80కి అమ్ముతున్నారు.

బహిరంగ మార్కెట్లో ఇష్టారాజ్యం..

రాజమహేంద్రవరంలోని రైతు బజార్లలో ఉల్లిపాయలు కిలో రూ.50కి విక్రయిస్తున్నారు. రైతు బజార్లలో నిన్న మొన్నటి వరకూ కిలో రూ.47కు విక్రయించగా ఇప్పుడు రేటు పెరిగింది. అవి కూడా రెండు నుంచి మూడో రకం పాయలు విక్రయిస్తున్నారు. అయినా కనీసం అధికారులు కన్నెత్తి చూడడంలేదు.పనికిరాని పాయలను రైతు బజార్లలో ప్రజలకు అంటగట్టేస్తున్నారు. రెండు, మూడు రకాలు కలిసి విక్రయించేస్తున్నారు. ఆటోల్లో ఇంటింటికీ తిరిగి విక్రయించే వాళ్లు రెండున్నర కిలోలు రూ.120 చెబుతున్నారు. ఇవి చాలా నాసిరకంగా ఉంటాయి. ఇక బహిరంగ మార్కెట్లలో ఉల్లిపాయల ధరలపై అధికారుల నియంత్రణ లేదు. కిలో రూ.70-రూ.80కు విక్రయిస్తున్నారు.ప్రస్తుతం రాజమహేంద్రవరం హోల్‌సేల్ మార్కెట్లో నెం.1 పాయలు కిలో రూ.45 పైనే ధర ఉంది. రానున్న రోజుల్లో ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడర్లు చెబుతున్నారు. సెప్టెంబరు మొదటివారంలో మార్కెట్లోకి రావాల్సిన మహారాష్ట్ర కొత్త పాయలు ఇప్పటి వరకు రాలేదు. కర్నూలు ఉల్లి రావడం ఇప్పుడే మొదలైంది. అయినా ధరలు ఇప్పట్లో తగ్గే పరిస్థితి లేదని హోల్‌సేల్ వ్యాపారులు చెప్తున్నారు.

కూరగాయల ధరల ఊగిసలాట

కూరగాయల ధరల ఊగిసలాట కొనసాగుతోంది. అన్ని ధరలు కిలో రూ.30 ధర దాటి ఉన్నాయి. రోజురోజుకు ధరలు మారుతూనే ఉన్నాయి. దీంతో కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి, టమాటా తదితరాల ధరలు కాస్త నేలకు దిగివచ్చినా వంకాయలు, బీర, బెండ వంటి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. రైతు బజార్లలో టమాటా కిలో రూ.30, పచ్చిమిర్చి రూ.22కు విక్రయిస్తున్నారు. దొండకాయ రూ.32, బీరకాయలు రూ.30, బెండకాయలు రూ.24కు అమ్ముతున్నారు. దొమ్మేరు వంకాయలు ధర రూ.44 ఉంది. కొత్త అల్లం రూ.54కు దొరుకుతోంది. బహిరంగ మార్కెట్లలో ఈ ధరల్లో భారీ పెరుగుదల ఉంటోంది. ధరల నియంత్రణపై అధికారిక పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా విక్రయాలు సాగిస్తున్నారు.

వయసు 33..చోరీ కేసులు 44

దొంగల ఆటకట్టించిన తూర్పు పోలీసులు
400 గ్రాముల బంగారం, యాక్టివా బైక్ స్వాధీనం
వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ


చోరీ వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కంటికి కనబడిన ఇంటికి కన్నం వేయడంలో ఆరితేరిపోయారు. మూడు పదుల వయసులోనే నాలుగు పదుల కేసుల్లో చాలాసార్లు జైలుకు వెళ్లొచ్చినా దొంగబుద్ధిలో కొద్దిగా కూడా మార్పు రాలేదు. జైలుకు వెళ్లడం, విడుదల కావడం...మళ్లీ దొంగతనం చేయడం దైనందిన జీవనంగా మార్చుకున్న దొంగలను కొవ్వూరు పట్టణ పోలీసులు కటకటాల్లోకి నెట్టారు. ఎస్పీ నరసింహ కిశోర్ వీటి వివరాలను వెల్లడించారు. కొవ్వూరులోని మహమ్మద్ మహారాజ్‌కి చెందిన అపార్ట్‌మెంట్‌లో కట్టా ఉషశ్రీ నివాసం ఉంటున్నారు. గతనెల 26న బెడ్‌రూంలో నిద్రించారు. తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో మేల్కొగా బీరువా తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించారు. బీరువాలోని బంగారు వస్తువులు, నగదు, సెల్‌ఫోన్, సెల్లార్లో ఉన్న యాక్టివా కనబడకపోవడాన్ని గుర్తించారు. దీనిపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దీంతో ఎస్పీ ఆదేశాలతో కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ పర్యవేక్షణలో కొవ్వూరు పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ పి.విశ్వం ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఏవీఏ రోడ్డులో ఉం టున్న కాకినాడ జిల్లా ఏటిమొగకు చెందిన పొన్నాడ రవిశంకర్ (వీరబాబు)ను, భీమవరం పాలూరువారి వీధికి చెందిన లంకలపల్లి నాగరాజును అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. యాక్టివా బైక్‌తోపాటు రూ.15.30లక్షల విలువ చేసే 400 గ్రాముల బంగారాన్ని రికవరీ చేశామన్నారు. మరికొంత బంగారాన్ని ఒక ఫైనాన్సులో కుదువ పెట్టారని దానిని రికవరీ చేయాల్సి ఉందన్నారు. గతంలో వీరబాబుపై పశ్చిమ గోదావరి జిల్లాలో 22, విశాఖలో 16, తూర్పు గోదావరిలో 2, శ్రీకాకుళంలో 2, విజయనగరం, అనకాపల్లి జిల్లాలో ఒక్కోటి కలిపి మొత్తం 44 కేసుల్లో జైలుశిక్ష అనుభవించాడని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఒక కేసులో శిక్ష అనుభవించి విడుదల అయ్యాడన్నారు. రెండో నిందితుడు నాగరాజుపై గతంలో క్రికెట్ బెట్టింగ్‌పై భీమవరంలో, హత్యాయత్నంపై పాలకోడేరులో నమోదైన కేసుల్లో జైలుకు వెళ్లొచ్చాడని ఎస్పీ చెప్పారు. కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన కొవ్వూరు టౌన్, రూరల్ సీఐలు పి.విశ్వం, కె.విజయ బాబు, ఎస్ఐలు పి.రవీంద్రబాబు, కె.జగన్మోహన్ రావు, హెచ్‌సీలు కె.వెంకటేశ్వరరావు, జె.శ్రీనివాసరావు, ఆర్.సత్య నారాయణ, పీసీలు అప్సారీ బేగ్, శ్రీనివాసరావు, సుగుణ కుమార్, అనీల్‌కుమార్, బేగ్ రహమతుల్లా, రాజులను ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు

మరో కేసులో ఇద్దరు అరెస్టు

ఒక డ్రైవరును కత్తితో బెదిరించి ఉంగరాలు, నగదు చోరీ చేసిన కేసులో రాజానగరం పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం...రాజానగరం మండలం శ్రీరాంపురా నికి చెందిన వరదా మణికంఠ ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లా కుంటలో నివసిస్తూ పండ్ల వ్యాపారం చేస్తున్నాడు. ఈ నెల 22న కుంట నుంచి బొలెరోలో వస్తూ గామన్ బ్రిడ్జి రోడ్డులోని నయారా పెట్రోల్ బంక్ సమీపంలో బహిర్భూమికి ఆగాడు. అప్పటికే అక్కడ తుప్పల్లో నక్కి ఉన్న ఇద్దరు వ్యక్తులు అతడిని కత్తితో బెదిరించి రెండు బంగారు ఉంగరాలు, సెల్‌ఫోన్, రూ.10వేలు లాక్కొని పారిపోయారు. దీనిపై బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేయగా సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. కొంతమూరుకు చెందిన సాలా బలరామ్(డీజే), బాలం ఏసులను నిందితులుగా గుర్తించి అరెస్టు చేసి, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. హైవేలపై ప్రయాణించే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే 112కి ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్, ఎస్ఐ మనోహర్, మహిళా ఎస్ఐ రేవతి, హెచ్‌సీ అమ్మిరాజు, పీసీలు పవన్‌కుమార్, వెంకటరమణను అభి నందించారు. అయితే బహిర్భూమికి వెళ్లడం వాస్తవం కాదని తెలుస్తోంది. ఆ ప్రాంతంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో విటులు బంగారు ఆభరణాలతో ఉన్నా, వాళ్ల వద్ద డబ్బు ఎక్కువగా ఉన్నట్లు గమనించినా సదరు మహిళలు తాము ముందు గానే ఏర్పాటు చేసుకున్న వ్యక్తులు లేదా తమకు అనుకూలమైన పోలీసులకు సమాచారం ఇచ్చి ప్లాన్ ప్రకారం దోపిడీ చేయిస్తారని ప్రచారం జరుగుతోంది. తర్వాత చోరీ సొత్తును వారంతా వాటాలు వేసుకుంటారని సమాచారం. చాలా మంది ఇలా దోపిడీకి గురైనా చట్ట వ్యతిరేక పని కావడంతో తమపైన కేసు పెడతారనే భయంతో మిన్నకుండిపోతున్నారు. దీంతో తాము దోపిడీకి గురైనా పోలీసులకు ఫిర్యాదు అందడం లేదని సమాచారం.

బలభద్రపురంలో దారుణ హత్య

మరిది చేతిలో హత్యకు గురైన వదిన


హత్యకు గురైన బుజ్జి

బిక్కవోలు, సెప్టెంబరు 25: బిక్కవోలు మండలం బలభద్రపురంలో మద్యం మత్తులో వదినను మరిది హత్య చేసిన సంఘటన జరిగింది. అనపర్తి సీఐ శివగణేష్ తెలిపిన వివరాల ప్రకారం దోకుబుర్ర బుజ్జి(40) మరిది అయిన దోకుబుర్ర గంగరాజు గ్రామంలో ఎదురెదురు ఇళ్లలో నివశిస్తున్నారు. మృతురాలి భర్త చనిపోయి నాలుగేళ్లు కాగా, కుమారుడు, కుమార్తెతో కలసి గంగరాజు ఇంటి ఎదురుగా వుంటున్నారు. ఆమె కుమారుడు శ్రీను పనిలోకి వెళ్లడం లేదంటూ మరిది గంగరాజు అతనిని కొట్టడంతో చొక్కా చిరిగిపోయింది. చిరిగిన చొక్కాతో ఇంటికి వచ్చిన కొడుకును ఏం జరి గిందని అడగ్గా విషయం చెప్పడంతో గంగరాజును ఎందుకు కొట్టావని బుజ్జి నిలదీసింది. దీంతో మద్యం మత్తులో వున్న గంగరాజు మరలా శ్రీనుని కొట్టడానికి ప్రయత్నించగా శ్రీను పారిపో తుండగా అడ్డుగా వెళ్లిన బుజ్జి పరుగెత్తి పడిపోయింది. దీంతో గంగరాజు అక్కడ వున్న సిమ్మెంటు ఇటుకతో ఆమె తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని సీఐ గంగ రాజు వివరించారు. నిందితుడిని బిక్కవోలు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

మహిళను మోసంచేసి పెళ్లికి నిరాకరించిన వ్యక్తికి జైలుశిక్ష

అన్నవరం, సెప్టెంబరు 25: మహిళను నమ్మించి మోసం చేసి ఆపై పెళ్లికి నిరాకరించిన వ్యక్తికి న్యాయమూర్తి 12 ఏళ్ల జైలుశిక్ష విధించినట్లు ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే...కాకినాడ జిల్లా శంఖవరం మండలం గొంది గ్రామానికి చెందిన గంటిమల్లె సతీష్ (30) గత ఏడాది ఒక మహిళను తల్లిదండ్రులు లేని సమయంలో ప్రేమ..పెళ్లి పేరుతో మోసం చేసి ఆపై పెళ్లికి నిరాకరించడంతో అప్పట్లో ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అప్పటి ఎస్ఐ బి.అజయ్‌బాబు అత్యాచారం కేసు నమోదు చేయడంతో రాజమండ్రి 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి వై.బెన్నయ్యనాయుడు 5వేల జరిమానా విధించారు. జరిమానా కట్టని పక్షంలో రెండేళ్ల జైలుశిక్షను విధిస్తూ తీర్పునిచ్చారని సీఐ తెలిపారు. ఫిర్యాది తరుపున పీపీ మారిశెట్టి వెంకటేశ్వరరావు వాదించారని ఆయన చెప్పారు.

పిఠాపురం అధికారుల వివాదంపై విచారణకు కమిటీ

ప్రభుత్వ ఆదేశాలు జారీ

పిఠాపురం, సెప్టెంబరు 25: పిఠాపురం పురపాలక సంఘంలో కమిషనరు, డీఈఈ మధ్య జరిగిన తోపులాట, వాగ్వివాదం వ్యవహారంపై విచారణకు ప్రభుత్వం ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది.

ఆగస్టు 31న పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ కనకారావు, డీఈఈ భవానీప్రసాద్ కౌన్సిల్ సభ్యుల సాక్షిగా వాగ్వివాదానికి దిగి ఒకరిని ఒకరు తోసుకోవ డంతోపాటు కొట్టుకున్నారు. అందరు తలదించుకునేలా బూతులు తిట్టుకున్నారు. ఈ వ్యవహారంపై అప్పట్లో మునిసి పల్ ఆర్డీ నాగనరసింహారావు, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్ విచారణ జరిపి నివేదిక ఇచ్చారు. దీనిపై కలెక్టరు పంపిన నివేదిక ఆధారంగా మునిసిపల్ డీఈఈ భవానీశంకర్‌ను సస్పెండ్ చేశారు. ఇద్దరు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ వ్యవహారానికి సంబంధించి పూర్తిస్థాయి విచారణ కోసం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ డైరెక్టరు పి.పూర్ణచంద్ర రావు, డిప్యూటీ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎం.బ్రహ్మాజీ, టౌన్‌ప్లానింగ్ అడిషనల్ డైరెక్టరు బి.శ్రీనివాసులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తూ పురపరిపాలనాశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి అనిల్‌కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు. 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశిం చారు. దీని ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

18 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు వరంగల్‌లో తాత్కాలికంగా స్టాపు ఎత్తివేత

సామర్లకోట, సెప్టెంబరు 25: వరంగల్ సమీపాన విజయవాడ, ఖాజీపేట, బలార్షా సెక్షన్‌ల్లో హసన్‌పర్తి వద్ద నిర్వహిస్తున్న నాలుగో రైల్వేలైన్ పనులు, ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా సామర్లకోట మీదుగా హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే 18 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 29 వరకూ వరంగల్ రైల్వేస్టేషన్‌లో స్టాపు తాత్కాలికంగా ఎత్తివేసినట్లు, ఈ కారణంగా కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు ఖాజీపేట లో నిలుపుదల ఇచ్చినట్లు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

విశాఖ-సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగించే గరీబ్‌రథ్(12739)ఎక్స్‌ప్రెస్‌కు ఈనెల 28 వరకూ, సికింద్రా బాద్-విశాఖ గరీబ్‌రథ్(12740)కు 26 నుంచి 29 వరకూ, షాలీమార్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, టాటా- యశ్వంత్‌పూర్ (18111)ఎక్స్‌ప్రెస్ 26న, సికింద్రాబాద్-విశాఖ (20707) వందే భారత్ ఎక్స్‌ప్రెస్ 26,27,28ల్లో, విశాఖ- సికింద్రాబాద్ (20708) వందే భారత్ ఎక్స్‌ప్రెస్ 27,28,29ల్లో, సికింద్రాబాద్- విశాఖ (20834) వందే భారత్ ఎక్స్‌ప్రెస్ 26,27,28ల్లో, విశాఖ-సికింద్రాబాద్(20833) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 26,27,28ల్లో వరంగల్‌లో స్టాపు ఎత్తివేసి తాత్కాలిక ప్రత్యామ్నాయంగా ఖాజీపేటస్టేషన్‌లో స్టాపు ఇచ్చారు.

గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) 26,27ల్లో, గోదావరి ఎక్స్‌ప్రెస్ (12728) 26,27,28ల్లో, మహబూబ్‌నగర్-విశాఖ (12862) ఎక్స్‌ప్రెస్ 26,27,28,29ల్లో, షాలీమార్-హైద్రాబాద్ (18045) ఎక్స్‌ప్రెస్ 26,27ల్లో, హైద్రాబాద్-షాలీమార్ (18046)ఎక్స్‌ప్రెస్ 26,27,28ల్లో, విశాఖ-షిర్డీసాయినగర్ (18503)ఎక్స్‌ప్రెస్ 26న, షిర్డీసాయినగర్-విశాఖ (18504)ఎక్స్‌ప్రెస్ 27న, షాలీమార్-సికింద్రాబాద్ (22849)ఎక్స్‌ప్రెస్ 26న, సికింద్రాబాద్-షాలీమార్ (22850)ఎక్స్‌ప్రెస్ 27న వరంగల్‌లో స్టాపు ఎత్తివేసారు.

బెంగుళూరు-భువనేశ్వర్ మధ్య రాకపోకలు సాగించే (18464) ప్రశాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఈనెల 26న మధ్యాహ్నం 1.40 గంటలకు బదులుగా సాయంత్రం 4.10 గంటలకు బెంగళూరులో రీషెడ్యూల్‌లో బయలుదేరుతుంది. మరింత సమాచారం కోసం ఆయా సమీప రైల్వేస్టేషన్లలోని బుకింగ్ కార్యాలయాల వద్ద సంప్రదించాలని రైల్వే ఉన్నతాధికారులు ఆ ప్రకటనలో తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులకు ఆన్‌లైన్ శిక్షణ..ఉద్యోగ అవకాశాలు: పీడీ లచ్చారావు

కాకినాడ సిటీ, సెప్టెంబరు 25: విభిన్న ప్రతిభావంతు లకు ఆన్‌లైన్ శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నామని వికాస పీడీ కె.లచ్చారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌ను ఆయన ఛాంబర్‌లో వికాస పీడీ లచ్చారావు, సార్థక్ సంస్థ ప్రతినిధి కిషోర్, విభిన్న ప్రతిభావంతులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణమూర్తి కలిసారు. ఈ సందర్భంగా వికాస ఆధ్వర్యంలో సార్థక్ సంస్థ ద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చే ఆన్‌లైన్ శిక్షణ గురించి కలెక్టర్‌కు వివరించారు. ఈ శిక్షణకు ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఏళ్లలోపు 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఈ శిక్షణకు అర్హులైన వారు కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల న్నారు. వివరాలకు 77993 76111 నెంబరులో సంప్రదించా లన్నారు.

బాలికను గర్భవతి చేసిన దత్తత తండ్రి అరెస్టు

కె.గంగవరం, సెప్టెంబరు 25: బాలికను గర్భవతిని చేసిన దత్తత తండ్రిని అరెస్టు చేసినట్టు పామర్రు ఎస్ఐ కె.జానీబాషా చెప్పారు. మండలంలోని ఒక గ్రామంలో ఒక మహిళ తన బిడ్డను పిల్లలు లేని తన సోదరికి దత్తత ఇచ్చింది. ఆ తర్వాత తల్లి కూలి పనుల కోసం హైదరా బాద్ వెళ్లిపోయింది. బాలికకు 14 ఏళ్ల వయస్సులో 2022 సంవత్సరంలో దత్తత తండ్రి సత్తిబాబు బాలికపై పలు మార్లు లైంగిక దాడికి పాల్పడగా బాలికకు గర్భం వచ్చింది. దాన్ని తీయించడానికి అతడు బాలికను అప్పట్లో హైదరా బాద్ తరలించి అక్కడ ఒక నర్సింగ్ హోమ్‌లో చేర్చాడు. అక్కడ ఎంఎల్‌సీ ఇంటిమేషన్, బాధితురాలి స్టేట్‌మెంట్‌పై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. తర్వాత ఆ కేసును కోనసీమ జిల్లా ఎస్పీ ద్వారా పామర్రు పోలీసులకు బదిలీ చేశారు. అప్పట్లో పామర్రు పోలీసుస్టేషన్‌లో 22 సెప్టెంబరు 2022లో పోక్సో చట్టం క్రింద సత్తిబాబుపై కేసు నమోదు చేయగా, అప్పటి నుంచి సత్తిబాబు పరారీలో ఉన్నాడు. ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాలతో డీఎస్పీ బి.రామ కృష్ణ ఆధ్వర్యంలో సీఐ కె.అశోక్, తాను సిబ్బందితో ఎన్‌టీఆర్ జిల్లా గొల్లపూడి గ్రామంలో బుధవారం నిందితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ ఎస్‌కే జానీబాషా చెప్పారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కి, రిటైర్డ్ పెన్షనర్లకి సులభవాయిదాలలో ఫైనాన్స్ మరియు ఇళ్ళు, స్థలాలపైన బ్యాంకులోను ఉన్నా సరే సెకండ్ మార్ట్‌గేజ్‌పై లోను 10లక్షల లోపు చెయ్యబడును. (సిబిల్ చూడబడదు) సెల్: 9666547338

AJD-186745

ఫైనాన్స్ ఇప్పించబడును

స్థలాలు మరియు పొలాలపై ప్రైవేటుఫైనాన్స్ ఇప్పించబడును (నో బ్రోకర్స్) రాజమండ్రి, రావులపాలెం, కొత్తపేట అమలాపురం వారికి మాత్రమే సెల్: 7997242331

AJD-186850

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్ని చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. Ph:9160900024 / 9640400073

AJH-15243

4 Lines CLASSIFIED Rs.230/- Only

ఎక్సైజ్ డీసీగా చైతన్య మురళి

కాకినాడ క్రైం, సెప్టెంబరు 25: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిప్యూటీ కమిషనర్‌గా వై.చైతన్యమురళి కాకినాడ నాగమ ల్లితోటలోని ఆయన కార్యాలయంలో బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన డి.శ్రీకాంత్‌రెడ్డి శ్రీకాకుళం బదిలీ అయ్యారు. పోస్టింగ్ కోసం వెయిట్ చేస్తున్న చైతన్యమురళిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

పరస్పర ఫిర్యాదులపై విచారణ పూర్తి

కార్పొరేషన్(కాకినాడ), సెప్టెంబరు 25: కాకినాడ జిల్లా బాలల పరిరక్షణ విభా గంలో పనిచేస్తున్న సిబ్బంది డీసీపీవో చదలాడ వెంకట్రావు, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ ఒకరిపై ఒకరు ఇచ్చుకున్న ఫిర్యాదుపై విచారణ కమిటీ సభ్యులు విచారణ పూర్తి చేశారు. వారి నిర్ణయం ప్రకారం నివేదిక తయారు చేసి మహిళా భివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ గుంటూరు, జిల్లా కలెక్టర్‌కి అందించినట్లు పీడీ తెలిపారు. వారిద్దరూ ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. సోషల్ వర్క్ వారు ఐసీపీఎస్ కార్యాలయంలో విధులు నిర్వహించుకుంటూ ఇబ్బంది పడుతున్నారని భావించి తక్షణమే జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి సంస్థ కాకినాడలో విధులు నిర్వహిం చాలని మౌఖికంగా ఆదేశించారు.

కాకినాడ ఆర్టీవో కార్యాలయంలో బదిలీలు

కార్పొరేషన్(కాకినాడ), సెప్టెంబర్ 25: కాకినాడ జిల్లా ఆర్టీవో కార్యాలయంలో ముగ్గురు అధికారులు బదిలీ అయ్యారు. డీటీసీ ఎ.మోహన్ విజయవాడ బదిలీ కాగా ఆయన స్థానంలో కర్నూల్ డీటీసీ శ్రీధర్ రానున్నారు. పరిపాలన అధికారి(ఏఓ) సత్తిబాబు రాజమహేంద్రవరం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అక్కడ పనిచేస్తున్న పెన్సిస్‌బాబు ఇక్కడ బాధ్యతలు చేపట్టనున్నారు. ఏఎంవీఐ షణ్ముఖ శ్రీనివాస్ రావులపాలెం బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న నాగేంద్ర ఆయన స్థానంలో ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్ బాధ్యతల స్వీకరణ



కాకినాడ క్రైం, సెప్టెంబరు 25: ప్రొహిబి షన్ అండ్ ఎక్సైజ్ కాకినాడ జిల్లా సూపరిం టెండెంట్‌గా కృష్ణకుమారి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆమె విశాఖపట్నం సెబ్ సూపరింటెం డెంట్‌గా పనిచేశారు. ఇటీవల ప్రభుత్వం సెబ్‌ను రద్దు చేయడంతో ఆమె పోస్టింగ్ కోసం వెయిట్ చేస్తున్నారు. సామర్లకోట డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రసాద్ కోనసీమ జిల్లా అమలాపురానికి బదిలీ అయ్యారు.

చిరుతపులి కదలికలపై మంత్రి దుర్గేష్ ఆరా

కడియం, సెప్టెంబరు 25: కడియంలో చిరుతపులి సంచా రంపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం కడియం వచ్చిన మంత్రి దుర్గేష్ అటవీశాఖ అధికారులను ఆరా తీశారు. పులి సంచారంపై వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు భయాందోళనలు లేకుండా చూడాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రైతు తిరుమలశెట్టి భాస్కరరావు నర్సరీ నుంచి చెక్కపల్లి సత్తియ్య చేను వైపు చిరుతపుల్లి వెళ్ళి నట్లు పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించారు.

● **ట్రాప్ కెమేరాలు ఏర్పాటు**

చిరుతపులి కదలికలను గుర్తించడానికి ట్రాప్ కెమేరాలు, సీసీ కెమేరాలు అమర్చినట్లు జిల్లా అటవీశాఖ అధికారి ఎస్. భరణి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం...కడియం నుంచి వీరవరం వెళ్ళే రోడ్డులో దోసాలమ్మకాలనీ దగ్గరలోనున్న ఎన్ఎస్‌టీసీ నర్సరీలో చిరుతపులి పాదముద్రలు గుర్తించామ న్నారు. అర్ధరాత్రి నుంచి కురిసిన వర్షం కారణంగా వాటి ఆనవాళ్లు పోయాయన్నారు. గతంలో వరదల సమయంలో గోదావరి మీదుగా వచ్చి ఉంటుందని భావిస్తున్నామన్నారు. బుర్రిలంక సమీపంలో గోదావరి లంకల్లో జింకలు ఉండటంతో అటువైపుగా వెళతుందని భావిస్తున్నట్లు తెలిపారు. చిరుత పులి కదలికలను గుర్తించడానికి సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

● **కడియం నర్సరీ అసోసియేషన్‌తో సమావేశం**

అటవీశాఖ అధికారులు నర్సరీ అసోసియేషన్‌తో సమా వేశం అయ్యారు. నర్సరీ సంఘం అధ్యక్షుడు మల్లు పోలరాజు, కార్యవర్గ సభ్యులతో మాట్లాడారు. నర్సరీల్లో పనిచేసే కార్మి కులు ముగ్గురు లేదా నలుగురు కలిసి వెళ్ళాలన్నారు. చేతిలో కర్ర, టార్చ్‌లైటు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఇరుకు షెడ్‌లు ఉన్న నర్సరీ రైతులు ముందుగా టార్చ్‌లైటుతో అంతా పరిశీ లించి తరువాతే షెడ్డు తాళం తీయాలని సూచించారు. అసత్య ప్రచారాలు చేసిన వారిపై పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుం దన్నారు.


అటవీశాఖ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్.


నర్సరీలో పరిసరాలను పరిశీలిస్తున్న ఫారెస్టు సిబ్బంది


సుబ్బంపేట వద్ద బీచ్ రోడ్డుకు రక్షణగా ఏర్పాటు చేసిన బండరాళ్ళను తాకుతున్న కెరటాలు

ఉప్పాడ తీరంలో అలల ఉధృతి

కొత్తపల్లి, సెప్టెంబరు 25: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. తీరం వెంబడి ఈదురు గాలులు వీస్తున్నాయి. దీంతో అలలు ఉధృతంగా ఎగసిపడతున్నాయి. ఉవ్వెత్తున ఎగసిపడే కెరటాలు సుబ్బంపేట, కొత్తపట్నం వద్ద బీచ్‌రోడ్డుకు రక్షణగా ఏర్పాటు చేసిన బండ రాళ్ళను తాకుతున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో తీరప్రాంతాలకు చెందిన మత్స్యకారులు బుధవారం వేటను విరమించారు. అలివితో వేటాడే మత్స్యకారులు యధావిధిగా వేటను కొనసాగించారు.

పిచ్చికుక్క స్వైర విహారం

● **24 మందికి గాయాలు**
● **బాలుడి చేతివేలును కొరికిన వైనం**

రౌతులపూడి, సెప్టెంబరు 25: పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఆరు గ్రామాల్లో 24 మందిని గాయపరిచింది. ఈ ఘటనలో ఒక బాలుడి చిటికిన వేలు పూర్తిగా తినేసింది. ఎట్టకేలకు కొంత మంది చేతుల్లో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. .కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ఎమ్.కొత్తూరు గ్రామంలో ఒకరిని గాయపరిచి తదనంతరం మూలగపూడి వెళ్లి 13 మందిని గాయపరిచింది. అక్కడ నుంచి బలరామపురం గ్రామంలో నలుగురిని, ఎ.మల్లవరంలో ముగ్గురిని, రౌతులపూడిలో ఇద్దరిని, ఎస్.పైడిపాలలో ఒకరిని గాయ పరిచింది. వారందరికి రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నందించారు. ఎ.మల్లవరం గ్రామానికి చెందిన చెందాడ వీరబాబు కుమారుడు చెందాడ సన్నిబాబు(8) చేతి చిటికేలు వేలును పూర్తిగా తినేసింది. మూలగపూడిలో హైస్కూల్ హిందీ ఉపాధ్యాయుడు దేవరాజుపై దాడి చేసింది. బలరామపురంలో దాన్ని కుక్కను చంపేశారు.

జగ్గంపేట సీహెచ్‌సీలో అరుదైన ఘటన

4.5 కిలోల ఆడబిడ్డ జననం


తల్లిబిడ్డలతో డాక్టర్ల బృందం

జగ్గంపేట, సెప్టెంబరు 25: కాకినాడ జిల్లాలో జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్యుల పర్యవేక్షణలో ఓ మహిళ సాధారణ కాన్పు ద్వారా 4.5 కిలోల ఆడబిడ్డకు జన్మించింది. జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన టి.అచ్చి వేణి నెలలు నిండడంతో జగ్గంపేట ప్రభుత్వాసుపత్రిలో కాన్పు నిమిత్తం చేరింది. ఆమెకు అన్ని రకాలుగా పరీక్షించిన వైద్యులు సిజేరియన్ అవసరం లేకుండా డాక్టర్ ప్రణీత ఆధ్వర్యంలో ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ వర్మ నేతృత్వంలో సాధారణ కాన్పు వేశారు. ఈ కాన్పులో 4.5 కిలోల ఆడబిడ్డకు ఆమె జన్మనిచ్చింది. సాధార ణంగా అంత బరువు ఉన్న పిల్లలకు సిజేరియన్ ద్వారా కాన్పు వేయడం జరుగుతుంది. కానీ జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పు వేసి డాక్టర్లు శభాష్ అనిపిం చుకున్నారు. వైద్యులు, వైద్య సిబ్బందికి అచ్చివేణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పసికందుకు అరుదైన చికిత్స

జీజీహెచ్(కాకినాడ), సెప్టెంబరు 25: ప్రాణాపాయంలో ఉన్న రెండు నెలల పసికందుకు కాకినాడ జీజీహెచ్ వైద్యులు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి పునర్జన్మను ప్రసా దించారు. ఇందుకు సంబంధించి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి బుధవారం వివరాలను వెల్లడిం చారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు గ్రామానికి చెందిన కామేశ్వరరావు భార్య గంగకు గతనెల రెండో వారంలో కాకి నాడలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో మగ శిశువు జన్మించాడు. తక్కువ బరువున్న 1.7 కిలోలు ఉన్న ఆ శిశువుకు అవయ వాలు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో తల ఆకృతి కూడా సరిగా లేకుండా ట్రై గోనో సెఫాలీ అనే ఒక అరుదైన వ్యాధితో శిశువు జన్మించిందని వైద్యులు గుర్తించారు. అనంతరం శిశువుకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి గతవారంలో న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ విజయశేఖర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కోదండ గిరిరావ్, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ ఎ.విష్ణువర్ధన్, పీడియాట్రిక్స్ హెచ్‌వోడీ డాక్టర్ డి.మాణిక్యాంబ ఆధ్వర్యంలో స్ట్రిప్ క్రేనియాక్టమి అనే అరుదైన శస్త్రచికిత్సను నిర్వహించి విజయవంతమయ్యారు. ఇటువంటి శస్త్రచికిత్స జీజీహెచ్‌లో నిర్వహించడం మొట మొదటిసారని డాక్టర్ లావణ్యకుమారి తెలిపారు. శిశువు కుటుంబీకులు తమ బిడ్డకు పునర్జన్మను ప్రసాదించిన వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

వీసీ ఆచార్య శ్రీనివాసరావు


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ శ్రీనివాసరావు

దివాన్‌చెరువు, సెప్టెంబరు 25: యువత ఉద్యోగం చేస్తు న్న ప్రదేశంలో అనుభవాన్ని, నైపుణ్యాలను పెంపొందించుకు ని ఉన్నత స్థానాలకు చేరుకునే దిశగా అడుగులు వేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్లేస్ మెంట్ విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ ఫార్మా కంపెనీ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగాలకు బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి బీఎస్సీ మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ పూర్తిచేసిన 103 మంది మహిళా అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరికి రాతపరీక్ష, ఇంటర్వ్యూ లు నిర్వహించి హైదరాబాద్, విశాఖపట్నం రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగాలు కల్పిస్తారని వీసీ తెలిపారు. అనంతరం ఇంట ర్వ్యూలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపిక తర్వాత డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ హెచ్.ఆర్, బి.శరణ్య మాట్లాడు తూ హైదరాబాద్, విశాఖపట్నం రెడ్డీస్ ల్యాబ్‌లో పనిచేయ డానికి 38 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఉద్యోగావకాశా లు కల్పించామన్నారు. భవిష్యత్‌లో ప్రాంగణ ఎంపికలకు నన్నయ విద్యార్థులకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. కార్యక్ర మంలో నన్నయ విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ విభాగం కోఆ ర్డినేటర్ బి.జగన్మోహనరెడ్డి, రెడ్డీస్ ల్యాబ్ విభాగ అధిపతులు జె.వెంకట సురేష్, బి.అప్పారావు, ఎస్.అశోక్, మురగన్, గజేం ద్రకుమార్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో ధీరూభాయ్ అంబాని క్విజ్ పోటీలు


అంబాని క్విజ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాకినాడ సిటీ, సెప్టెంబరు 25: తూర్పుగోదావరి జిల్లాలో ధీరూభాయ్ అంబాని క్విజ్ పోటీలు నిర్వహించేందుకు రిలయన్స్ సంస్థ ప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ పోటీలను కాకినాడ జిల్లా, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్‌లో చదివే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్నారు. డిసెంబర్ 5న రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలో, 6న అమలా పురం అంబేడ్కర్ భవన్‌లోను, 7న కాకినాడ అంబేడ్కర్ భవన్‌లో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఈ క్విజ్ పోటీలు జరపనున్నారు. విషయ పరిజ్ఞానం, ప్రపంచ, భారతదేశ చరిత్ర, సామాజిక అంశాలు క్విజ్ పోటీలలో ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ఒక్కో టీమ్‌లో ఇద్దరు విద్యార్థుల చొప్పున ఒక్కో స్కూల్ నుంచి రెండు టీమ్‌లను అనుమతించ నున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ విద్యార్థులకు వేర్వేరుగా క్విజ్ పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ స్కూల్స్ టీమ్‌లను ప్రయాణ ఖర్చులు ఇవ్వనున్నారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నారు. ఆసక్తిగల విద్యార్థులు నవంబరు 30వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలి. పేర్లు నమోదుకు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఫోన్ నెంబర్లు 0884 3577222, 63022 23156 నెంబర్లలో తెలియజేయాలి. ఈ మేరకు మూడు జిల్లాల్లో విద్యాశాఖాధికారుల ద్వారా రిలయన్స్ సంస్థ ప్రతినిధులు క్విజ్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణలో తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు, ఏడీ వెంకటరాజు, సీఎంవో శ్రీనివాసరావు, రిలయన్స్ సీఎస్ఆర్ హెడ్ పి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వివరాలకు 99599 88835, 0884 6677555లలో సంప్రదించా లని సంస్థ ప్రతినిధులు తెలిపారు

ఏజెన్సీ సమాచారం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషదేవి

ఇది ప్రజల ప్రశంసలు పొందిన ప్రభుత్వం

కూనవరం, సెప్టెంబరు 25: ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రజల మన్ననలు పొందిన పాలన అని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. బుధవారం ఆమె మండలంలో పర్యటించారు. అబిచర్ల, పెదఆర్కుర్ గ్రామసభల్లో ఆమె పాల్గొన్నారు. అబిచర్లలో ఇంటింటికి తిరిగి మంచి ప్రభుత్వం పోస్టర్లు అతికించారు. అనంతరం పెద ఆర్కుర్ గ్రామసభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అరకు పార్లమెంటు ప్రతినిధి ఎడవిల్లి భాస్కరరావు, నోముల సత్యానారాయణ, మాజీ ఎంపీపీ పొడియం అప్పారావు, గడ్డిపాటి ప్రసాద్, వైస్ ఎంపీపీ సాంబశివరావు, ఇంటి భాస్కర్, చెలకాని ఉమామహేశ్వరరావు, హెచ్.రాము, పాయం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి: ఐటీడీఏ పీవో

రంపచోడవరం, సెప్టెంబరు 25: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆయన డీడీ కొండలరావుతో కలిసి ఏటీడబ్ల్యువోలు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందించాలన్నారు. పాఠశాలలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డీడీ ఐ.కొండలరావు మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతి నెల మూడో శనివారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏటీడబ్ల్యువోలు రామ తులసి, కృష్ణమోహన్, డీడీ కార్యాలయ పర్యవేక్షణాధికారి బి.కిషోర్, ప్రధానోపాధ్యాయులు బీఎస్ కుమార్, బి.నాగేశ్వర రావు, రామారావు, గురుకుల, ఏకలవ్య పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి పని కల్పించాలి

రంపచోడవరం, సెప్టెంబరు 25: ఏజెన్సీలో ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అధికారులను ఆదేశించారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో ఆయన ఉపాధి హామీ ఏపీడీ, ఏపీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ కొత్త పనుల ఏర్పాటుకు గ్రామసభ తీర్మానాలతో నివేదికలు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ జి.శ్రీనివాసరావు, పీఏవో ఎల్.రాంబాబు, ఏపీవోలు బి.సత్యనారాయణ, సాయిబాబా, ప్రకాష్, సురేష్, స్వామి, రెడ్డిబాబు, మణికుమారి, అరవాలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వంతలకు పదవి

రంపచోడవరం, సెప్టెంబరు 25: రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరికి ఏపీ సివిల్స్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టరుగా నియమితులయ్యారు. ఈమె 2014 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అనంతరం 2018లో తెలుగుదేశం పార్టీలో చేరి, అప్పటి నుంచి రంపచోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2019లో రంపచోడవరం నుంచి తెలుగుదేశం తరపు పోటీ చేశారు. అనంతరం 2024 వరకూ రంపచోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో రంపచోడవరం టికెట్ ఆశించారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో మిరియాల శిరీషాదేవికి టికెట్ ఇవ్వగా ఆమె తెలుగుదేశం తరపున గెలు పొందారు. అప్పట్లో వంతల రాజేశ్వరికి పార్టీ అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపు కల్పిస్తామని హామీ ఇవ్వగా ఇప్పుడు ప్రభుత్వం డైరెక్టర్ పదవి ఇచ్చింది.

గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డెరెక్టరుగా కొండలరావు

రంపచోడవరం, సెప్టెంబరు 25: గిరిజన సంక్షేమశాఖ నూతన డిప్యూటీ డైరక్టరుగా ఐ.కొండలరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా కృషి చేస్తానన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొనేలా త్వరలో హెల్త్ గ్రూపులను ఏర్పాటు చేస్తామన్నారు.

రైతులకు మినుము విత్తనాల పంపిణీ

మోతుగూడెం, సెప్టెంబరు 25: బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ గ్రామాల గిరిజన రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో మినుము విత్తనాలు పంపిణీ చేశారు. సుమారు వంద మంది రైతులకు బొడ్డగండి పంచాయతీ సర్పంచ్ వేమ సంధ్యారాణి, టీడీపీ ఎంపీటీసీ కరకా వెంకటరమణ నుంచి గిరిజన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు వ్యవసాయం చేయాలన్నారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు నీలావు సత్యనారాయణ, కిముడుమూర్తి, స్థానిక వ్యవసాయ అధికారిని సుస్మా, పలువురు రైతులు పాల్గొన్నారు.


భవన నిర్మాణ కార్మికులు ఈశ్రమ కార్డులు నమోదు చేయించుకోవాలి

దేవీపట్నం, సెప్టెంబరు 25: భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్, ఈశ్రమ కార్డులు నమోదు చేయించుకోవాలని రంపచోడవరం ఇన్‌చార్జి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ లలితకుమారి విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఇందుకూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడారు. కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, ఆదివాసీ కొండదొరల సంఘం జిల్లా నాయకులు యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్నదొర, ఆదివాసీ కొండదొరల సంఘం జిల్లా నాయకులు యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్నదొర, కొర్లాపు శ్రీధర్, కానూరు రామకృష్ణ, ఈరేటి ధనుంజయ్ పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాల పంపిణి

వరరామచంద్రాపురం, సెప్టెంబరు 25: విఆర్‌పురం మండలం రామవరం గ్రామంలోని రైతుబరోసా కేంద్రంలో బుధవారం ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచ్ కారం బుచ్చమ్మ రైతులకు సబ్సిడిపై విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సబ్సిడీపై ఇచ్చే విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి తాతారావు, సీపీఎం నాయకులు వడ్లాది, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మడేరు వాగులో కొట్టుకొచ్చిన ఆంజనేయస్వామి విగ్రహం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 25: మండలంలోని జడ్డంగి గ్రామ శివారు మడేరు ఆనకట్ట ఒడ్డున ఆంజనేయ స్వామి విగ్రహాన్ని స్థానికులు బుధవారం సాయంత్రం గుర్తించారు. భారి వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద ప్రవహంలో విగ్రహం కొట్టుకువచ్చిందని స్థానికులు తెలిపారు. అయితే కాలువ ఒడ్డున ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద గ్రామస్థులు పూజలు చేసారు. జడ్డంగి ఎస్ఐ చిన్న బాబు ఘటన స్థలాన్ని పరిశీలించారు. టీడీపీ నాయకులు,మాజీ సోసైటి అధ్యక్షుడు గణజాల తాతరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు అంజేయస్వామి విగ్రహాన్ని జడ్డంగి గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడిలో పెట్టారు.

గిరిజనులకు బైండోవర్ నోటీసులు

ఎటపాక, సెప్టెంబరు 25: మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ ఖాళీ స్థలాలు ఆక్రమించుకున్నారనే ఆరోపణలతోపాటు గిరిజన, గిరిజనేత రుల మధ్య వివాదాలకు కారణమయ్యారని పేర్కొంటూ కొందరు గిరిజనులకు తహసీల్దార్ పృద్వీ మంగళవారం బైండోవర్ నోటీసులు జారీ చేశారు. ఈనేపథ్యంలో బైండోవర్ నోటీసులపై గిరిజన సంఘాల నాయకులు బుధవారం చింతూరు ఐటీడీఏలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కాకా అర్జున్‌దొర, ఇర్పా అజయ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు సొందే రామారావు, కురసం రాజశేఖర్, తెల్లం నవీన్ సున్నం రామకృష్ణ, కెకృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమం- అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

చింతూరు, సెప్టెంబరు: 25 నియోజకవర్గంలో సంక్షేమం- అభివృద్దే తన లక్ష్యమని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. బుధవారం చట్టిలో నిర్వహించిన ఇదిమంచిప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, టీడీపీ మండలా. ధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, ఆసిఫ్ సయ్యద్, సురేష్ చౌదరి, సాల్మన్‌రాజు, శీలం తమ్మయ్య, జనసేన మండలాధ్యక్షుడు రాజు, బీజేపీ మండలాధ్యక్షుడు రమణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ కాలేజీ, స్కిల్ హబ్‌లను పరిశీలించిన నైపుణ్యాధికారి గంటా

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 25: జిల్లా నైపుణ్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన గంటా సుధాకర్ బుధవారం జిల్లాలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ ప్రాంగణంలోని స్కిల్ కాలేజ్, స్కిల్ హబ్‌లను పరిశీలించారు. విశ్వకర్మ పథకంలో శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడి పలు సుచనలు చేశారు. కార్యక్రమంలో నాక్ ఏడీ జున్నూరు రాజు, ఏడీఎస్డీఈ ఎం.పెరుమాళ్ళు, స్కిల్ కాలేజీ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీరామ చంద్రమూర్తి, ప్రభుత్వ ఐటీఐ టీవో శివశంకరం, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ ఎన్.రాజాకాలేబ్, సురేష్ గండి పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం

● ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గేష్


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎంఐపీ పీడీ దుర్గేష్

దివాన్‌చెరువు, సెప్టెంబరు 25 : ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల స్థాపనను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జిల్లా అధికారి ఎ.దుర్గేష్ అన్నారు. రాజానగరం మండలం పుణ్యక్షేత్రం, శ్రీకృష్ణపట్నం గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా పుణ్యక్షేత్రంలో జరిగిన సభలో దుర్గేష్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు 35 శాతం రాయితీతోపాటు బ్యాంకుల ద్వారా రుణసదుపాయం సాంకేతిక సహకారం వంటి వాటిని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఏవో ఎస్.కె.ఇమామి ఖాసిం మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వారంలో ప్రతి మంగళ, బుధవారాలలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికార్లు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులతో కలసి పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డాట్ శాస్త్రవేత్త శ్రీనివాస్, ఉద్యానశాఖ అధికారి దివ్య పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది సదస్సులను సద్వినియోగం చేసుకోండి

రాజానగరం: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం తలపెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాలను రైతులంతా వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ ఇమామి ఖాసిమ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం, బుధవారం ఉదయం, మధ్యాహ్నం ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో సదస్సులు, క్షేత్ర సందర్శనలు నిర్వహిస్తామన్నారు. అక్టోబరు 1 నుంచి నవంబరు నెలాఖరువరకు మండలంలోని పొలం పిలుస్తోంది సదస్సులు, క్షేత్ర సందర్శనలు జరుగుతాయని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఏవో చెప్పారు.

పంట ఉత్పత్తిలో శాస్త్రీయ విధానాలు పాటించాలి

● జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు

కోరుకొండ: ప్రస్తుత సార్వాలో సమయానుకూలంగా శాస్త్రీయ విధానాలు పాటిస్తూ సస్యరక్షణ విధానాలు అనుసరిస్తూ లాభదాయకమైన పంట సరళిని ఎదుర్కొంటే వ్యవసాయం లాభదాయకంగా ఉంటుందని పంట ఉత్పత్తులకు మార్కెట్‌లో రేట్లు పలుకుతుందని జిల్లా వ్యవసాయ శాఖాధికారి మాదవరావు పేర్కొన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన కోరుకొండ మండలంలో కోటి, మునగాల గ్రామాల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటను ఎండాకు తెగులు, దోమపోటు పెరుగుతుందని నివారణకు సమగ్ర సస్యరక్షణ చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు మాట్లాడుతూ ప్రస్తుతం సార్వావరిలో వాతావరణంలో మార్పులు వల్ల ఎండాకు తెగులు, సుడిదోమ ఆశించిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ఏడీఏ మల్లికార్జునరావు, ఏవో గౌరీదేవి, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ జయరామలక్ష్మి, కోటి గ్రామ సర్పంచ్ వెంటపాటి దుర్గారావు, మునగాల సర్పంచ్ నాగులాపల్లి పెదవెంకన్న, అభ్యుదయ రైతులు ముక్తేశ్వరరావు, కృష్ణ, ముండ్రు వీరభద్రరావు, వెంకట్రావు, మండపాక శ్రీను, మాజీ సర్పంచ్‌మాదబోయిన అప్పారావు, మండపాక వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.


అనపర్తి: దుప్పలపూడిలో సమావేశంలో సూచనలిస్తున్న ఏడీఏ కృష్ణ

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు వినియోగించాలి

సీతానగరం: వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు రైతులకు సూచించారు. బుధవారం చినకొండేపూడి, రఘుదేవపురం గ్రామాలలో ఏవో సూర్యరమేష్ ఆధ్వర్యంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు పరుగుమందులు వినియోగించడానికి డ్రోన్స్ ఉపయోగించాలన్నారు. తూర్పుగోదావరిజిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. సిహెచ్ ఎన్‌వీ నరసింహారావు మాట్లాడుతూ వరిలో ఎండు తెగులు యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోరకొండ ఏడీఏ మల్లిఖార్జునరావు, డిఆర్‌సీ ఏడీఏ జై రామలక్ష్మి, ఏఈఓ పివిఇ శ్రీనివాస్ .విఏఏలు చేతన్ ప్రియ శివ, భరద్వాజ్ ఫిషరీస్ సహాయకులు చక్రధర్ రైతులు పాల్గొన్నారు

వ్యవసాయ యాంత్రీకరణకు కార్యాచరణ సిద్ధంగా ఉంది

అనపర్తి: వ్యవసాయం యాంత్రీకరణ కోసం రైతులకు అందించాల్సిన యంత్ర పరికరాలకు సంబంధించిన కార్యాచరణ ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉందని అనపర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు డీవీ కృష్ణ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దుప్పలపూడి, కొప్పవరం గ్రామాలలో అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రెండు గ్రామాలలోను రైతులతో సమావేశాలు నిర్వహించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. పశు సంవర్ధకశాఖ అధికారులు పశువుల్లో వచ్చే వ్యాధులు వాటి నివారణకు అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఏవో సురేష్‌కుమార్, వెటర్నరీ వైద్యులు ప్రసన్న, మత్స్యశాఖ అదికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

రంగంపేట: వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పొలం పిలుస్తుంది కార్యక్రమం రూపొందించారని రంగంపేట మండల వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రంగంపేట మండలం చంద్రేడు, పెదరాయవరం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో చంద్రేడు గ్రామ సర్పంచ్ బరగటి నాగేశ్వరరావు, రైతులు మద్దిపాటి సత్తిబాబు, రాయుడు, ఉండవిల్లి సూర్యనారాయణ,మురళీకృష్ణ, మోదుకూరి గోపాలకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, ఉద్యావన, పశుసంవర్ధకశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాంకేతిక సలహాలు అందించడమే లక్ష్యం

గోకవరం: వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి ప్రతీ రైతుకు సాంకేతిక సలహాలు సూచనలు అందించి వారికి అవసరమైన వనరులను తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడమే పొలం పిలుస్తోంది కార్యక్రమ ప్రధాన లక్ష్యమని మండల వ్యవసాయాదికారిణి రాజేశ్వరి అన్నారు. మండలంలోని కొత్తపల్లి, కామరాజుపేట గ్రామాలలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

రైతులకు 50శాతం రాయితీపై సూక్ష్మపోషకాలు

కడియం/రాజమహేంద్రవరంరూరల్: కడియం మండలం మురమండలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏఓ ద్వారకాదేవి మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా రైతులకు జింక్, జిప్సం, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాలను రైతులకు 50శాతం రాయితీపై అందిస్తుందన్నారు. మత్యశాఖ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ అధికారులు ఆయా శాఖల ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలు వివరించారు. అయినవిల్లి వెంకటేశ్వరరావు, ప్రత్తిపాటి రామారావు చౌదరి, వట్టికూటి జానకీరామయ్య, ప్రత్తిపాటి వేంకటరామయ్యచౌదరి, దేవళ్ల రామ్మోహనరావు, గన్ని బాబి, వీఆర్‌వో గన్నెమ్మ, అధికారులు పాల్గొన్నారు.

● రూరల్ మండలం శాటిలైట్‌సిటీ, పిడింగొయ్యి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. వ్యవసాయాధికారి భీమరాజు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందించే ఇన్‌పుట్ సబ్సిడీ వివరాలు, క్రాప్ ఇన్సూరెన్స్, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే సమగ్ర వ్యవసాయ పద్ధతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్ని వాసు, రేలంగి వీరవెంకటసత్యనారాయణ, బొప్పన శ్రీను, నుట్టా శ్రీను, ఏడీఏ శ్రీనివాసరెడ్డి ఉద్యాన అధికారి సుధీర్‌కుమార్, పశుసంవర్ధకశాఖ అధికారి డా. వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో ప్రజాపాలన : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 25: కూటమి ప్రభుత్వం ప్రజలకు చిత్తశుద్ధితో పాలన అందిస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం 38, 40 ,41 డివిజన్లకు సంబంధించి మూలగొయ్యి సెంటర్లో 'ఇది మంచి ప్రభుత్వం' సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీనివాస్ ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పమాల వేసి నివాళులర్పి ంచారు. సంక్షేమ పథకాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనరు సత్యవేణి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, బీసీ సెల్ నగర అధ్యక్షుడు బుడ్డిగ రవి, ఉప్పులూరి జానకిరామయ్య, మాజీ కార్పొరేటర్ సింహా నాగమణి, దాస్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్ ధీరూబాయ్ అంబానీ క్విజ్‌కి విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలి

● డీఈవో వాసుదేవరావు

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రిలయన్స్ ధీరూబాయ్ అంబానీ క్విజ్ పోటీలకు 8, 9, 10 తరగతుల విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు కోరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కి చెందిన కాకినాడ కేజీ డీ-6 బేసిన్ ఆధ్వర్యంలో 12ఏళ్లుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది డిసెంబరు 5న రాజమహేంద్రవరంలోని ఆనం కళా కేంద్రంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి పోటీలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇద్దరు చొప్పున రెండు బృందాలుగా పాల్గొనవచ్చన్నారు. పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం 0884-3577222, 6302223156 నెంబర్లలో సంప్రదించాలని డీఈవో సూచించారు.

తవ్వా రాజా ప్యానల్ ఏక గ్రీవం

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 25: ప్రతిష్టాత్మక ది రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో కూటమి తరపున రంగంలోకి దిగిన తవ్వా రాజా ప్యానల్ ఏకగ్రీవం అయ్యింది. బుధవారం రాత్రి పలు ధపాలు చర్చలు జరిపిన తర్వాత ఏకగ్రీవం ప్రకటన చేసారు. ఈ సందర్భంగా తవ్వా రాజా ప్యానల్‌తో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆనందం పంచుకున్నారు. విక్టరీ సింబల్ చూపించారు. చాంబార్ ఆఫ్ కామర్స్ భవనం వద్ద కూటమి తరపున సంబరాలు జరిపారు.

నామినేటెడ్ పదవులు పొందిన వారికి సత్కారం

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 25: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో రాజమహేంద్రవరం నుంచి ఎంపికైన టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ టి.బాబిలను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సత్కరించారు. బుధవారం వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.

మల్లేష్‌ను పరామర్శించిన గన్ని

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లద్దిక మల్లేష్ మాతృమూర్తి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న గన్ని కృష్ణ బుధవారం మల్లేష్ నివాసానికి వెళ్లి ఆయన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

స్వచ్ఛత హి సేవ ర్యాలీ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛత హి సేవ ర్యాలీ నిర్వహించారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పరిశుభ్రత, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

చక్రద్వారబంధంలో అపరాధ క్షమాపణ హారతులు

రాజానగరం, సెప్టెంబరు 25: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై మండ లంలోని చక్రద్వారబంధంలో షణ్ముక పీఠాధిపతులు శ్రీస్కంద స్వామీజీ ఆధ్వర్యంలో స్వామి వారికి బుధవారం అపరాధ క్షమాపణ హారతులిచ్చారు. తొలుత స్థానిక రామాలయం నుంచి హిందూ బంధువులంతా ర్యాలీగా బయలుదేరి గ్రామంలోని అన్ని దేవాల యాల్లో హారతులిస్తూ, స్వామివారిని అపరాధ క్షమాపణ కోరారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక భక్తులు నాగవరపు గోవిందుతో పాటుగా పలువురు భక్తులు పాల్గొన్నారు.

తంటికొండ ఆలయంపై దోష నివారణ పూజలు

గోకవరం, సెప్టెంబరు25: తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం ఘటనపై కూటమి నాయకుల ఆధ్వర్యంలో గోకవరం మండలం తంటికొండ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంపై దోష పరిహారార్థం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈసంద ర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, కూటమి నాయకులు మంగరౌతు రాము, బదిరెడ్డి బాబి, గెడ్డంబాబు, తదితరులు ఈకార్యక్రమాలను నిర్వహిం చారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, విశేష పూర్ణ సన్నపన తిరువంజనం(అభిషేకం) వంటి పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం 108 టెంకాయలను కొట్టి గత వైసీపీ ప్రభుత్వ హయంలో తిరుమలలో జరిగిన తప్పిదాలను మన్నించండంటూ స్వామివారిని కూటమి నాయకులు వేడుకున్నారు. తిరుమల ఆలయాన్ని అపవిత్రంగా మార్చి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వైసీపీ నేతలను కఠినంగా శిక్షించాలని కోరుకున్నారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధం

● ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గరికి ముక్కు

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 25: దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గరికిముక్కు సుబ్బయ్య అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులును కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ 1950 అధ్యక్షప్రకటన మూడవ వివరణలో హిందూ మతంలోని వివిధ తెగలకు చెందిన శతాబ్దాలుగా సామాజిక వివక్షతకు అంటరానితనానికి అవమానాలకు గురైన వారిని ఎస్సీలుగా పరిగణిస్తారని స్పష్టంగా ఉందన్నారు. దళిత క్రైస్తవులు షెడ్యూల్ కులాలలో చేరిస్తే దాని పరిణామం దళిత హిందూ సమాజంపై తీవ్రప్రభావం చూపుతుందని వారి అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొటుకుల జాషువా, ఆర్రపు రమేష్ బాబు, ముప్పిడి రామారావు, కమతం అనిల్, అలికాని సత్యశివకుమార్, పెంట కన్నారావు, లేలపల్లి సాయిభరద్వాజ్, కర్రి శ్రీనివాస్, మల్లేశ్వశరరావు కమతం అనీల్, అలికాని సత్యశివకుమార్, పెంట కన్నారావు, లేలపల్లి సాయిభరద్వాజ్, కర్రి శ్రీనివాస్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రసాభాసగా కడియం విశాల సహకార పరపతి సంఘం మహాజనసభ

కడియం, సెప్టెంబరు 25: కడియం విశాల సహకార పరపతి సంఘంలో బుధవారం జరిగిన మహాసభ రసాభసగా జరిగింది. పీఏసీఎస్ ఇన్‌చార్జి కృష్ణ మోహన్ అధ్యక్షతన జరిగింది. సంఘం పనితీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు కాని వారికి అడ్డదారిలో రుణాలు ఇచ్చారని పలువురు రైతులు మండిపడ్డారు. ఆ రుణాలు రికవరీ చేయకుండా అధికారులు సంఘాన్ని నష్టాల పాలు చేశారని ఆరోపించారు. రైతులు బకాయిలు చెల్లించడం లేదంటూ అర్హులైన రైతులపై నిందలు మోపుతున్నారని సీఈవో ఎస్.అప్పారావును రైతులు నిలదీశారు. రుణాలు చెల్లించని వారి జాబితా బయట పెట్టాలని, సంఘం లావాదేవీపై విచారణ చేపట్టాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు వెలుగుబంటి నాని, జనసేన నాయకులు చిలుకూరి నాగేశ్వరరావు, జగతా వెంకటేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆదర్శలో ఫార్మాసిస్ట్ డే సంబరాలు

గోకవరం, సెప్టెంబరు25: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల ఆదర్శ ఫార్మశీ కళాశాల్లో బుధవారం ఫార్మాసిస్ట్ డే సంబరాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా గ్రామంలో విద్యార్థులు చేపట్టిన ర్యాలీని పీసీఐ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఎం.వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ త్రినాధ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించాలి

బిక్కవోలు, సెప్టెంబరు 25: విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెంపొందించడానికి విశ్వమానవతా సంస్థ కృషి చేస్తుందని సంస్థ అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస చౌదరి తెలిపారు. ఊలపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన విద్యార్థులకు వ్యక్తిత్వ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం బిక్కవోలు మానవతా సంస్థలో ఉచిత ఆరోగ్య, యోగా వైద్యశిబిరాన్ని నిర్వహించి 80 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేసారు. కార్యక్రమంలో బిక్కవోలు సంస్థ అధ్యక్షుడు వల్లూరి రామచంద్రరావుచౌదరి, డాక్టర్ వీరభద్రరావు పాల్గొన్నారు.

సైన్సు పట్ల అభిరుచి పెంచాలి

బిక్కవోలు, సెప్టెంబరు 25: విద్యార్థుల్లో సైన్సు పట్ల అభిరుచి పెంచడానికి, శాస్త్రీయ ఆలోచనలు కల్గించడానికి చెకుముకి సైన్స్ పరీక్షలు దోహదపడతాయని మండల కన్వీనర్ కొప్పిశెట్టి శ్రీకృష్ణసాయి తెలిపారు. కొంకుదురు ఉన్నత పాఠశాలలో ఈపరీక్షలను బుధవారం నిర్వహించారు.

న్యూట్రీ గార్డెన్‌తో విద్యార్థినులలో ఆశక్తి

అనపర్తి, సెప్టెంబరు 25: పాఠశాల ఆవరణలో పండ్లు, కూరగాయల మొక్కలను పెంచడం ద్వారా విద్యార్థినులలో వాటిపై ఆశక్తి పెరుగుతుందని భవిష్యత్‌లో వారికి ఎంతో ఉపయోగం కలుగుతుందని సర్వశిక్ష అసిస్టెంట్ కోఆర్డినేటర్ సుభాషిణి అన్నారు. బుధవారం అనపర్తిలోని ద్వారంపూడి బుల్లెమ్మాయి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను ఆమె గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిణి ఎస్తర్ రాణితో కలిసి సందర్శించారు. పాఠశాలలోని పలు అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన న్యూట్రీ గార్డెన్‌ను పరిశీలించిన వీరు విద్యార్థినులను అభినందించారు. వృత్తివిద్య లాబ్‌ను వీరు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, సరిత ఉన్నారు.

గాన గంధర్వుడికి నివాళి

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబరు 25: గాన గంధర్వుడు పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం 4వ వర్ధంతి బాలు సాంస్కృతిక మందిరంలో రాకా సంస్థ, గోదావరి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాకా అధ్యక్షుడు డాక్టర్ కంటే వీరన్న చౌదరి అధ్యక్షతన బుధవారం జరిగింది. శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న సినిమాతో ప్రారంభమైన బాలు గాయక జీవితం 53 ఏళ్లు సాగిందని, 50వేల పాటలు పాడడంతో పాటు అనేక చిత్రాలకు సంగీతం అందించారని కార్యాధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు వివరించారు. రాకా అధ్యక్షుడు డాక్టర్ కంటే వీరన్న చౌదరి బాలుతో తన అనుబంధాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో భమిడిపాటి రాధాకృష్ణమూర్తి, కేఎస్ గౌరీశంకర్, గ్రంధి జగన్నాథం, కృష్ణమోహన్, ముడెడ్ల రమేష్, నాగరత్నం, కేఎస్ పద్మలత, డాక్టర్ హేమనళిని, శ్రేష్ఠ దత్తాత్రేయ శర్మ, రామకృష్ణమూర్తి, శ్రీహరి, సత్యనారాయణ చౌదరి, వైకే స్వామి బాలు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

● గోకవరం బస్టాండ్ సమీపంలోని జిత్‌మోహన్‌మిత్ర కళావేదికపై గాన గంధర్వుడు ఎస్పీ బాలు 4వ వర్ధంతి నిర్వహించారు. బాలు కాంస్య విగ్రహం పెట్టినప్పుడే ఆయనకి సరైన గౌరవం కల్పించినట్టు అవుతుందన్నారు. బాలుతో తనకు గల అనుబంధాన్ని జిత్ మోహన్‌మిత్ర గుర్తు చేసుకున్నారు. గాయకుడు గుంటూరి శ్రీనివాసరావుకు ఎస్పీ బాలు అవార్డు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో 'కళారత్న' వీవీఎస్ కృష్ణారావు, ఏఎస్ ఆనంద్, బి.సీతారామారావు, వి.జగపతి, ముద్రగడ ఏసుబాబు, దొండపాటి సత్యంబాబు, సుక్కిరెడ్డి శ్రీనివాసరావు, సీహెచ్ విశ్వనాథం, గిరిజాల సోమరాజు నాయుడు, వంక బాలకృష్ణ, డీఎస్ఎఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. జిత్ ఆర్కెస్ట్రా సారథ్యంలో గాయనీ, గాయకులు బాలు గీతాలు ఆలపించారు.

ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబరు 25: కమ్యూనిటీ పారా మెడికల్స్, ప్రైమరీ హెల్త్ కేర్ అసోసియేషన్ అధ్వర్యంలో గ్రాండ్ విస్తారా హోటల్‌లో ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా వైద్య విజ్ఞాన అవగాహన సదస్సును మండల అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్‌ఖాన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సన్‌స్టార్ హాస్పిటల్ వైద్య నిపుణుడు డాక్టర్ నక్కా సుధాకర్ మాట్లాడుతూ దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించగలిగితే చికిత్స అందించడం సులభమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీలు ఎప్పటికప్పుడు వైద్య విజ్ఞానం తెలుసుకోవాల న్నారు. సన్‌స్టార్ హాస్పిటల్ శర్మ, పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బళ్లా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, కోశాధికారి పి.చిన్ని, మట్టా రమేష్, ఎ.సురేష్‌బాబు,సుంకర శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వైద్య నిపుణులను సత్కరించారు.

పండిత్ దీన్‌దయాళ్ జయంతి

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 25: జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బుధవారం కోటగుమ్మం సెంటర్లోని ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు క్షత్రియ బాలసుబ్రహ్మణ్య సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నెక్కెళ్ల బాబూరావు, క్రొవ్విడి సురేష్, ఈపు మురళి మాట్లాడారు. బీజేపీ నాయకులు హేరాచంద్ జౌన్, కారుమూరు సురేష్, ఆర్.సంజయ్, పిల్లాడి రుద్రయ్య పాల్గొన్నారు.

రంగంపేట: మండలంలోగల దొడ్డిగుంట, సుభద్రంపేట గ్రామాల్లో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దొడ్డిగుంట గ్రామంలో శక్తి కేంద్రం పరిధిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు తోట సూర్య భాస్కరరావు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు.

కడియం: కడియం మండలం పొట్టిలంక, బుర్రిలంక గ్రామాల్లో దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగులపల్లి వీరబాబు, కరుటూరి శ్రీనివాసరావు, కొటికలపూడి వెంకటేశ్వరరావు, బొర్సు సుబ్రహ్మణ్యం, చిక్కాల శ్రీను, గుత్తుల హరిప్రసాద్, చిక్కాల ఈశ్వరరావు, గారపాటి తాతబ్బాయి, పాటంశెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజూ కొనసాగిన స్వర్ణకిరీట గ్రామోత్సం

గోకవరం, సెప్టెంబరు25: గోకవరంలోని దేవీచౌక్ సెంటర్‌లో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి కోసం రూపొందించిన నవరత్న ఖచిత స్వర్ణ కిరీట గ్రామోత్సవం రెండవ రోజైన బుధవారం కూడా కొనసాగింది. మండలంలోని అచ్చుతాపురం, గుమ్మళ్ళదొడ్డి, బావాజీపేట, వెదురుపాక, పెంటపల్లి, రంపయర్రంపాలెం, తిరుమలాయపాలెం, గంగంపాలెం, మల్లవరం, కామరాజుపేటలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు స్వర్ణకిరీటాన్ని శిరస్సుపై పెట్టుకొని గ్రామోత్సవం నిర్వహించారు.

పడిపోయినది

అవంట వెంకటరమణ W/o గోపాలకృష్ణ అనే నాకు సంబంధించిన రాజానగరం మండలం, వెలుగుబంద గ్రామంలో టన్న ఖాళీ స్థలం R.S.No. 223/3 లో 0.04 సెంట్ల భూమి రిజిష్టర్ డాక్యుమెంటు నెం.1216/2017 నారాయణపురంలోని మా ఇంటి వద్ద నుండి నాగమ్మతోట్ల గుడివద్దకు 7/9/2024 న జిరాక్స్ తీయు నిమిత్తం వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయుగలరు.

అవంట వెంకటరమణ W/o గోపాలకృష్ణ
డో.నెం.73-10-3/2A, వెంకటరామయ్యనగర్, నారాయణపురం
రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా





ఇదేంటి బాస్?



రాష్ట్రంలో ప్రభుత్వం మారినా కొందరు పోలీసుబాస్‌ల వ్యవహారశైలి మారడం లేదు. ఇంకా గత వైసీపీ ప్రభుత్వ వాసనలతోనే ఇంకా వ్యవహరిస్తుండడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. దీనికి నిలువెత్తు ఉదాహరణే సీఐలు, ఎస్‌ఐల పోస్టింగ్‌ల వ్యవహారం. గత ప్రభుత్వంలో వైసీపీ ముఖ్యులు చెప్పినట్టల్లా తలూపిన కొందరు సీఐలు, ఎస్‌ఐలకు కొత్త ప్రభుత్వంలోనూ కీలక పోస్టులు దక్కగా, నిబంధనల ప్రకారం పనిచేసి సమర్థులుగా పేరు తెచ్చుకొన్న మరికొందరికి వీఆర్ బహుమానంగా ఇవ్వడం విమర్శలకు గురవుతోంది. ఇలా జరుగుతుందని బలవంతంగా వీఆర్‌లో ఉన్న పోలీసులకు అర్థం కావడం లేదు.



- పోలీస్‌శాఖలో గందరగోళంగా బదిలీల వ్యవహారం
- గత ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించిన కొందరికి ఏరికోరి పోస్టింగ్‌లు
- సమర్థవంతంగా పనిచేసిన మరికొందరికి పోస్టింగ్‌లు లేకుండా వీఆర్‌లోకి..
- ఉమ్మడి తూ.గో. జిల్లాలో 15మందికిపైగా వీఆర్‌లో కొనసాగుతోన్న సీఐలు
- 60మందికిపైగా ఎస్‌ఐలూ వీఆర్‌లో: ఏలూరు డీఐజీ పరిధిలో అత్యధికంగా తూ.గో.లోనే..
- ఒకపక్క పోలీసు బదిలీల్లో పారదర్శకతకు పెద్దపీట వేయాలని ప్రభుత్వం ఆదేశాలు
- కానీ కిందిస్థాయిలో కొందరు బాస్‌లు ప్రత్యేక ఆసక్తులతో పోస్టింగ్ నిర్ణయాలు
- మూడునెలలుగా అనేకమంది సీఐ, ఎస్‌ఐలకు పోస్టింగ్‌లు ఇవ్వకుండా ఇంకా వీఆర్‌లోనే..
- మెట్టతో సహా కాకినాడ సిటీ, రామచంద్రపురం, పెద్దాపురంల్లో పోస్టింగ్‌లపై విమర్శలు

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

పోలీసుబదిలీల్లో సమర్థతకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశించినా కిందిస్థాయిలో కొందరు కీలక పోలీసుబాస్‌లు మాత్రం తమకు నచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటుండడం అనుమానాలకు తావిస్తోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడునెలలుగా 15మందికిపైగా సీఐలు, 60మందికిపైగా ఎస్‌ఐలను వీఆర్‌లో ఉంచేశారు. వీరిలో అనేకమందికి ఏ వివాదాలతో సంబంధం లేకపోవడం విశేషం. మరికొందరికి కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు సిఫార్సు లేఖలు కూడా ఇచ్చారు.

అప్పుడు చెలరేగిపోయినా సరే..

పోలీసుశాఖలో అధికారుల బదిలీల వ్యవహారం గందరగోళంగా మారింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పలువురు సీఐ, ఎస్‌ఐలకు ఎందుకు పోస్టింగ్ ఇస్తున్నారో, ఎందుకు వీఆర్‌లో ఉంచుతున్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో వైసీపీకి అడ్డంగా కొమ్ముకాసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారికి కీలకస్థానాల్లో పోస్టింగ్‌లు లభించగా అప్పట్లో వేధింపులు, ఇబ్బందులకు గురై లూప్‌లైన్‌లో ఉన్నవారికి కీలక పోస్టింగ్‌లు దక్కడంలేదు. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా చెలరేగిన వారికే మళ్లీ ప్రాధాన్యత లభిస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనివెనుక కొందరు పోలీసు ఉన్నతాధికారులు, వారి వ్యక్తిగత సహాయకుల పాత్ర ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీరు ప్రత్యేక శ్రద్ధతో విమర్శలు ఎదుర్కొంటున్న వారికి మంచి పోస్టింగ్‌లు ఇప్పించి, కొందరిని ఏకారణం లేకుండా వీఆర్‌కే పరిమితం చేయడంలో చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీని వెనుక ఏలూరు రేంజ్ పరిధిలో కీలక అధికారి కార్యాలయంలో కొందరు ఉన్నట్టు చర్చ జరుగుతోంది.

వివాదాలు లేకున్నా పోస్టింగ్ ఇవ్వరేం?

కాకినాడలో పనిచేస్తున్న ఓ ఇద్దరు సీఐలను అకస్మాత్తుగా వీఆర్‌కు పంపించేశారు. కానీ వీరిపై ఎలాంటి వివాదాలు లేవు. ఇందులో ఒకరికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవల స్పెషల్‌బ్రాంచ్‌కు పంపాల్సి ఉన్నా పోస్టింగ్ ఇవ్వకుండా తొక్కిపెట్టడం విశేషం. మరికొందరు సీఐలను మూడునెలలుగా వీఆర్‌లో ఉంచి పోస్టింగ్‌లు ఇవ్వకపోవడంపై ఉమ్మడి తూ.గో.జిల్లాలో అధికార పార్టీ నేతలే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లా మెట్టప్రాంతం, కాకినాడ నగరం, పరిసర ప్రాంతాల్లో జరిగిన పోస్టింగ్ వ్యవహారాలు చర్చనీయాంశంగా మారాయి. ఇందులో భారీగా డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెట్ట ప్రాంతానికి కేంద్రంగా ఉన్న ఒక సర్కిల్‌లో సీఐగా పనిచేసిన అధికారి గత వైసీపీపాలనలో చెలరేగిపోయారు. అలాంటి సీఐకి అదే ప్రాంతానికి చేర్చి ఉన్న సర్కిల్‌లో సీఐగా పోస్టింగ్ ఇవ్వడం తీవ్ర దుమారం రేపుతోంది. అతడు గతంలో పనిచేసిన ప్రాంతాల్లో తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాంటి వ్యక్తికి ప్రభుత్వం మారినా అధికారులు పోస్టింగ్ ఎలా ఇచ్చారనే చర్చ జరుగుతోంది. కాకినాడ నగరంలోని ఓ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా పనిచేసిన అధికారి గతంలో ఓ మహిళను ఈడ్చుకువెళ్లి పోలీసు జీపులో పడేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. అతను అప్పట్లో అధికార వైసీపీకి అనుకూలంగా పనిచేసినట్లు పక్కా ఆధారాలు ఉన్నాయి. ఇతడికి ప్రభుత్వం మారాక కూడా కాకినాడ నగరానికి సమీపంలోని ఓ పట్టణ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా పోస్టింగ్ ఇచ్చారు. గతంలో కాకినాడ నగరంలో పనిచేసిన సీఐ అనేక ఆరోపణలు ఎదుర్కొనగా, కూటమి ప్రభుత్వం రాగానే బదిలీ చేశారు. తిరిగి నెలలు గడవకుండానే మరో కీలక విభాగంలో సీఐ పోస్టింగ్ దక్కించుకున్నారు. కాకినాడ నగరంలోనూ, నగరానికి చేర్చి ఉన్న సీఐల పోస్టింగ్ వ్యవహారంలో రూ.10 లక్షలనుంచి రూ.15లక్షల వరకు భారీగా సొమ్ములు చేతులు మారాయి. రియల్ ఎస్టేట్ వ్యవహారాలు అధికంగా జరిగే ఓ స్టేషన్ ఎస్‌హెచ్‌వో, మరో సర్కిల్ పోస్టింగ్ విషయంలో రూ.25లక్షలకు పైగా చేతులు మారినట్లు సమాచారం. మరోపక్క తమకు నచ్చనివారికి వైసీపీ ముద్ర వేసి పోస్టింగ్‌లు దక్కకుండా కొందరు అధికారులు చక్రం తిప్పారు. కాకినాడ జిల్లాలో మెట్టప్రాంతానికి చెందిన ఒక ఎమ్మెల్యే ఓ సీఐకి పోస్టింగ్ కోసం మూడు నెలలుగా పోరాటం చేస్తున్నారు. సదరు అధికారి గతంలో వైసీపీ నుంచి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు అతడికి పోస్టింగ్ ఇవ్వకుండా వీఆర్‌లో ఉంచారు. ప్రస్తుతం ఏలూరు రేంజ్ పరిధిలో 48మంది సీఐలు వీఆర్‌లో కొనసాగుతున్నారు. ఇందులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 15మంది, ఉమ్మడి పశ్చిమలో 18మంది ఉన్నారు. వీరిలో అనేకమంది సమర్థులు, ఏవివాదాలు లేకపోయినా వీరికి పోస్టింగ్ ఇస్తే తమకు ప్రయోజనం ఉండదనే కారణంతో వైసీపీ ముద్ర వేయడం విశేషం.

ఇదేం గందరగోళమో..

సామర్లకోటలో ఎస్‌హెచ్‌వోగా నియమితులైన సీఐ విషయంలో ఆరోపణలు రావడం, ఉన్నతాధికారులు సీరియస్ కావడంతో రోజుల వ్యవధిలోనే అతడిని మార్చివేయడం పోస్టింగ్‌ల్లో గందరగోళానికి నిదర్శనంగా నిలుస్తోంది. కొందరు బాస్‌లు సమర్థత కాకుండా ఇతర అంశాలు చూస్తుండడంవల్ల గందరగోళంతో పోస్టింగ్‌లు నవ్వులపాలవుతున్నాయనే చర్చ జరుగుతోంది. బదిలీలను గతంలో ఒకటి లేదా రెండు డీవోలతో పూర్తి చేసేవారు. కానీ ఇప్పుడు విచిత్రంగా ఎవరికి వారికే ప్రత్యేక డీవో లేదా అటాచ్‌మెంట్ ఇచ్చి పంపించడం లేదా మౌఖిక ఉత్తర్వులతో కొత్త ప్రదేశాల్లో చేరమని చెప్పడం వంటి వ్యవహారాలు జరుగుతున్నాయి. ఇటీవల రామచంద్రపురం ఎస్‌ఐ నియామకం వ్యవహారం కూటమి ప్రభుత్వంలో ఓ మంత్రి, ఎమ్మెల్యే మధ్య చిచ్చుకు దారితీసింది. గత వైసీపీ ప్రభుత్వంలో అడ్డగోలుగా చెలరేగి టీడీపీ నేతలపై కేసులు పెట్టిన సదరు ఎస్‌ఐకి పోస్టింగ్ రావడం దుమారం రేపడంతో అప్పటికప్పుడు అతడిని వీఆర్‌కు పంపారు. ఎస్‌ఐల నియామాకంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 60మంది వరకు ఇంకా వీఆర్‌లో ఉన్నారు. వీరిలో ఒక్క కాకినాడ జిల్లాలోనే 25మంది వరకు ఉన్నారు.

భయం భయం



చిరుత సంచారంతో కళ తప్పిన నర్సరీలు

కడియం, సెప్టెంబరు 25: మొన్నటిదాకా దివాన్‌చెరువు అటవీ ప్రాంతంలో తిరుగాడిన చిరుతపులి ఇప్పుడు కడియం మండల ప్రజలను హడలెత్తిస్తోంది. బుర్రిలంక సమీపంలో చిరుతపులి పాద ముద్రలను గుర్తించిన అటవీ శాఖ అధికారులు సీసీ కెమెరాలు, బోనులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిత్యం పర్యాటకులు, కొనుగోలుదారులు, రైతులు, కార్మికులతో కళకళలాడే నర్సరీలు కళతప్పాయి. చిరుతపులి తిరుగుతోందనే ప్రచారంతో మొక్కలు ఎగుమతి, దిగుమతి చేసే జట్టు కూలీలు, పనులు చేసే కార్మికులు నర్సరీలకు రావడానికి జంకుతున్నారు. (వార్త 8లో)


పులిని బంధించేందుకు సిద్ధం చేసిన బోను

ప్రసవాల లక్ష్యాలు పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం అర్బన్/రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 25: జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల్లో నిర్దేశిత లక్ష్యాల మేరకు గర్భిణుల ప్రసవాలను పూర్తి చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. బుధవారం ఆమె కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్‌సీల పరిధిలో డెలివరీ కేసులు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటి సందర్శన సమయంలో హైరిస్క్ గర్భిణులను గుర్తించాలని, ఇలాంటి కేసుల విషయంలో వాటిని వైద్యులు వ్యక్తిగతంగా సందర్శించాలన్నారు. డెలివరీకి వారం ముందుగానే సంబంధిత ఆసుపత్రుల్లో చేర్పించి వైద్య సేవలు అందించాలన్నారు. ఇమ్యూనైజేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.



ధవళేశ్వరం పీహెచ్‌సీ పరిధిలో ఎక్కువ డెలివరీ కేసులు నమోదు కావడానికి అక్కడి మెడికల్ ఆఫీసర్ పనితీరే నిదర్శనమన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ కేసుల నెలవారీ డేటా అనాలిసిస్ చేయలన్నారు. వైద్యుల సమ్మె కారణంగా అత్యవసర కేసుల విషయంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఇటువంటి సందర్భాల్లో ప్రజల ప్రాణాలు కాపాడడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. 108, 104 ద్వారా ఏఏ కేసులకు సేవలు అందించారో నివేదిక అందజేయాలన్నారు. జిల్లాలు, ప్రాంతాల వారీగా గుర్తించిన వ్యాధుల వివరాలను అందజేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని, ఆ మేరకు నివేదిక అందజేయాలని కోరారు. సమావేశంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఎన్‌పీ పద్మశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వసుంధర, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.లక్ష్మీసూర్యప్రభ, ఐసీడీఎస్ పీడీ కె.విజయకుమారి, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రియాంక, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా రవాణా అధికారిగా సురేష్



రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 25: జిల్లా రవాణా అధికారిగా ఆర్.సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బాపట్ల డీటీవోగా పని చేస్తున్న ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడి డీటీవో కృష్ణారావును ఏలూరు డీటీవోగా బదిలీ చేశారు. ఇక్కడ ఎంవీఐగా పనిచేస్తున్న రంగనాయకులును జంగారెడ్డిగూడెం బదిలీ చేశారు. ఆయన స్థానంలో జగ్గయ్యపేటలో ఎంవీఐ ముళ్లపూడి రవికుమార్‌ను నియమించారు. జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న పెన్సిల్ బాబును కాకినాడ కార్యాలయానికి బదిలీ చేసి, ఆయన స్థానంలో అక్కడి ఏవో సత్తిబాబును ఇక్కడ నియమించారు.

వచ్చే నెల 3 నుంచి 21 వరకు

‘టెట్’ పరీక్షలు

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్)-2024ను అక్టోబరు 3 నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. ఉదయం 9.30 నుంచి 12గంటకు వరకూ సెషన్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు సెషన్-2 పరీక్షలు రాజమహేంద్రవరం లూథర్‌గిరిలోని రాజీవ్‌గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాలలోని అయాన్ డిజిటల్ జోన్‌లో జరుగుతాయన్నారు. సుమారు 8వేల మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. హాల్ టికెట్ వెనుక భాగంలో సూచించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. పరీక్షల నిర్వహణకు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారని డీఈవో చెప్పారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు

14,459 ఓటర్ల నమోదు

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 25: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు 14,459 ఎమ్మెల్సీ ఓటర్లు నమోదు చేశారు. వచ్చే నెల 15వ తేదీ వరకు నమోదు కొనసాగిస్తారు. మొత్తం 116 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం డివిజన్‌లో 2,414 ఓటర్లకు 2,366 అప్రూవ్ చేశారు.


డీఎస్పీలు, సీఐలు, ఎస్‌లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ కిషోర్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే

ఉపేక్షించొద్దు

- మహిళలపై జరిగే నేరాలపై దృష్టి పెట్టండి
- సైబర్ నేరాలను అరికట్టాలి
- ఎస్పీ నరసింహ కిషోర్

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ‘సైబర్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి సారించండి... మహిళలపై జరిగే నేరాలు, వేధింపుల విషయంలో ఉక్కుపాదం మోపండి’ అని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశించారు. బుధవారం ఆయన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్థిక నేరాలను అరికట్టే క్రమంలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీసుల పట్ల ప్రజల్లో విశ్వాసం, గౌరవం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విచారణలో ఉన్న కేసుల పురోగతిపై తగిన దృష్టి పెట్టడంతో పాటు నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టుకు సాక్ష్యాధారాలు సమర్పించే విషయంలో అప్రమత్తంగా పని చేయాలన్నారు. నైట్ బీట్‌ల సంఖ్యను పెంచడంతో పాటు సరైన రీతిలో పెట్రోలింగ్ జరిగేలా చూసుకోవాలన్నారు. అసాంఘిక వ్యక్తులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మైనర్ల డ్రైవింగ్, ఇష్టానుసారం ద్విచక్ర వాహనాలు నడపడం, బైక్‌లకు.. ముఖ్యంగా బులెట్‌లకు పెద్ద పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లు బిగించడం, డ్రంకెన్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ వంటి వాటిపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్యాల వల్ల దుష్పరిణామాలు, మహిళలను గౌరవించడం తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అనంతరం కేసుల దర్యాప్తులో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

అక్టోబరు మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- 8లో


సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నిత్యావసరాల ధరలు నియంత్రించాలి

సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ‘థాలీ బజావో’ కార్యక్రమం

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 25: రాష్ట్రంలోని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించాలని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సీడబ్ల్యుసీ నాయకుడు గిడుగు రుద్రరాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ‘థాలీ బజావో’ పేరిట కాంగ్రెస్ నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉల్లిపాయలు, నూనె, బియ్యం వంటి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్యులతో పాటు మధ్యతరగతి ప్రజలు కూడా బతకలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ జాయింట్ సెక్రటరీ అరిగెల అరుణకుమారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, నాయకులు బాలేపల్లి మురళీధర్, బోడా వెంకట్, వడియార్, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించకపోవడం నేరం

పీడీజే గంధం సునీత



రాజమహేంద్రవరం, సెప్టెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్, కార్లు నడిపేవాళ్లు సీటు బెల్టు ధరించకపోవడం చట్టరీత్యా నేరమని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు బుధవారం ఆమె హెల్మెట్‌లను ఉచితంగా అందజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ ధరించాల్సిన అవశ్యకతపై అవగాహన కల్పించారు. వాహన చోదకులు హెల్మెట్, సీటు బెల్టు ధరించడం అలవాటు చేసుకోవాలని, బాధ్యతగా గుర్తెరగాలన్నారు. చిన్నపాటి అశ్రద్ధ, నిర్లక్ష్యం కుటుంబంలో పెద్ద అలజడికి కారణం అవుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. శ్రమ ఎప్పటికీ విఫలం కాదని, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులకు హితబోధ చేశారు. కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.ప్రకాశ్‌బాబు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు, యూబీఐ రీజనల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, డిప్యూటీ ఆర్‌హెచ్ డి.రామ్మోహన్‌రావు, సీనియర్ మేనేజర్లు కె.హాస్సేన్, టి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తగ్గేదేలే!

ఉల్లి ఘాటు

- ఇష్టారాజ్యంగా ధరలు
- నాణ్యత కలిగిన ఉల్లి కిలో రూ.70
- రైతు బజార్లలో కిలో రూ.50
- నాసిరకం పాయల అమ్మకాలు
- అయినా పట్టించుకోని అధికారులు
- మోసపోతున్న ప్రజానీకం



రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 25: ఉల్లి ధరలతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. కొండెక్కిన ధరలు ఏ మాత్రం దిగిరాక ఆందోళన చెందుతున్నారు.. గత కొంత కాలంగా పెరుగుతూనే ఉండడంతో మార్కెట్లో ఉల్లిపాయలు కొనాలంటే అమ్మో అంటున్నారు. తప్పని పరిస్థితుల్లో కిలో, రెండు కిలోలు కొనుగోలు చేస్తున్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం విదేశాలకు ఉల్లిపాయలను ఎగుమతి చేసుకోవడానికి అనుమతులిచ్చినట్టు జరుగుతున్న ప్రచారం హోల్‌సేల్ మార్కెట్‌ను మరింత ప్రభావితం చేస్తోంది. ఈ ప్రచారం రిటైల్ మార్కెట్‌ను ఒక కుదుపు కుదిపే అవకాశం ఉంది. మహారాష్ట్ర నుంచి కొత్త ఉల్లిపాయలు మార్కెట్లోకి వస్తే ధరలు తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు ఊరిస్తున్నా ఇప్పటి వరకూ అక్కడి నుంచి ఒక్కపాయ కూడా మార్కెట్‌కు చేరలేదు. మరో వైపు కర్నూలు ఉల్లిపాయలు మార్కెట్‌ను అందుకోలేదు. దీంతో మార్కెట్‌లో ఉల్లి ధరల మోత మోగుతోంది. రైతు బజార్లలోనే మీడియం క్వాలిటీ కిలో రూ.50 అమ్ముతున్నారు. ఇక బహిరంగ మార్కెట్లో ధరలు చూస్తే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఒక్కొక్కరు ఒక్కో లెక్కన రేటు చెప్తున్నారు. నాగులాచెరువు బజార్, కంబాలచెరువు, ఐఎల్‌టీడీ సెంటర్, రంభ ఊర్వశి మార్కెట్, వీఎల్ పురం వంటి సెమీ మార్కెట్లలో టైమింగ్‌ను బట్టి రేటు పెడుతున్నారు. కొందరు కిలో రూ.70కి అమ్ముతుంటే... మరికొందరు రూ.80కి అమ్ముతున్నారు.

బహిరంగ మార్కెట్లో ఇష్టారాజ్యం..

రాజమహేంద్రవరంలోని రైతు బజార్లలో ఉల్లిపాయలు కిలో రూ.50కి విక్రయిస్తున్నారు. రైతు బజార్లలో నిన్న మొన్నటి వరకూ కిలో రూ.47కు విక్రయించగా ఇప్పుడు రేటు పెరిగింది. అవి కూడా రెండు నుంచి మూడో రకం పాయలు విక్రయిస్తున్నారు. అయినా కనీసం అధికారులు కన్నెత్తి చూడడంలేదు.పనికిరాని పాయలను రైతు బజార్లలో ప్రజలకు అంటగట్టేస్తున్నారు. రెండు, మూడు రకాలు కలిసి విక్రయించేస్తున్నారు. ఆటోల్లో ఇంటింటికీ తిరిగి విక్రయించే వాళ్లు రెండున్నర కిలోలు రూ.120 చెబుతున్నారు. ఇవి చాలా నాసిరకంగా ఉంటాయి. ఇక బహిరంగ మార్కెట్లలో ఉల్లిపాయల ధరలపై అధికారుల నియంత్రణ లేదు. కిలో రూ.70-రూ.80కు విక్రయిస్తున్నారు.ప్రస్తుతం రాజమహేంద్రవరం హోల్‌సేల్ మార్కెట్లో నెం.1 పాయలు కిలో రూ.45 పైనే ధర ఉంది. రానున్న రోజుల్లో ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడర్లు చెబుతున్నారు. సెప్టెంబరు మొదటివారంలో మార్కెట్లోకి రావాల్సిన మహారాష్ట్ర కొత్త పాయలు ఇప్పటి వరకు రాలేదు. కర్నూలు ఉల్లి రావడం ఇప్పుడే మొదలైంది. అయినా ధరలు ఇప్పట్లో తగ్గే పరిస్థితి లేదని హోల్‌సేల్ వ్యాపారులు చెప్తున్నారు.

కూరగాయల ధరల ఊగిసలాట

కూరగాయల ధరల ఊగిసలాట కొనసాగుతోంది. అన్ని ధరలు కిలో రూ.30 ధర దాటి ఉన్నాయి. రోజురోజుకు ధరలు మారుతూనే ఉన్నాయి. దీంతో కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి, టమాటా తదితరాల ధరలు కాస్త నేలకు దిగివచ్చినా వంకాయలు, బీర, బెండ వంటి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. రైతు బజార్లలో టమాటా కిలో రూ.30, పచ్చిమిర్చి రూ.22కు విక్రయిస్తున్నారు. దొండకాయ రూ.32, బీరకాయలు రూ.30, బెండకాయలు రూ.24లకు అమ్ముతున్నారు. దొమ్మేరు వంకాయలు రూ.44 ధర ఉంది. కొత్త అల్లం రూ.54కు దొరుకుతోంది. బహిరంగ మార్కెట్లలో ఈ ధరల్లో భారీ పెరుగుదల ఉంటోంది. ధరల నియంత్రణపై అధికారిక పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా విక్రయాలు సాగిస్తున్నారు.

తూర్పుగోదావరి
• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం
ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా మట్టే ప్రసాద్



ఎంపికైన ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం

కొవ్వూరు, సెప్టెంబర్ 25 : ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా మట్టే వీర వెంకట వరప్రసాద్ నియమితులయ్యారు. కొవ్వూరు ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా నాగవరపు మహేష్ వ్యవహరించారు. నూతన అధ్యక్షుడిగా మట్టే వీరవెంకట వరప్రసాద్, కార్యదర్శిగా కొల్లేపర శ్రీనివాస్, కోశాధికారిగా టి.నాగరమేష్, వాసవీ ట్రస్ట్ చైర్మన్‌గా కక్కిరాల సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు మట్టే ప్రసాద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఐక్యతకు, ఉన్నతికి సంఘ సభ్యుల సహకారంతో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సత్యవరపు గోపాలకృష్ణ, మద్దుల నాని, మద్దుల సత్యనారాయణ, ఎంబీఎస్ ప్రసాద్, నాళం శ్రీనివాస్, కక్కిరాల సూరిబాబు, వలివేటి ప్రసాద్, గ్రంధి ప్రవీణ్, కొత్తమాసు వాసు పాల్గొన్నారు.

దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కొవ్వూరు, సెప్టెంబరు 25 : నవభారత నిర్మాణం కోసం ప్రాణాలు అర్పించిన జనసంఘ్ (పస్తుత బీజేపీ) మాజీ జాతీయ అధ్యక్షుడు దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షుడు పరిమి రాధాకృష్ణ అన్నారు. బుధవారం కొవ్వూరు పరిమి రామారాయుడు, రత్నమ్మ కళ్యాణ మండపంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ నాయకులు నిర్వహించారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పరిమి రాధాకృష్ణ మాట్లాడుతూ రాజకీయం అంటే ప్రజలను దోచుకోవడం, దాచుకోవడం కాదు. అంత్యోదయ సిద్ధాంతం ద్వారా చిట్టచివరి వ్యక్తుల వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను కల్పిస్తామన్నారు. కిసాన్‌మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ సమైక్య భారతాన్ని తీర్చిదిద్దాలనే తపనతో తన రచనల ద్వారా యువతకు ప్రేరణ అందించిన మహానుభావుడు దీనదయాల్ ఉపాధ్యాయ అన్నారు. అంతేకాకుండా ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మడిచర్ల రామచంద్రరావు, బోడపాటి ముత్యాలరావు, గెల్లా కేశవ, తాడిమళ్ళ విజయవాణి, మాట్ల ఆంజనేయులు, పెరుగు పోతురాజు పాల్గొన్నారు.

నిడదవోలు : దీన్ దయాళ్ ఉపాధ్యాయ భారతీయ జనతాపార్టీకి అందించిన సేవలు ఎంతో విలువైనవని భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షుడు నీలం రామారావు అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని అన్న క్యాంటీన్‌వద్ద పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పులమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతికి బీజేపీ నాయకులు రంగా వెంకటేశ్వరరావు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యా య ఆశయాలను ఆచరించాలని అన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో రంగా వెంకటేశ్వరరావు, కట్టుంగ అచ్చయ్య పాల్గొన్నారు.

'దళితుల అభివృద్ధికి నిధులు కేటాయించాలి'

కొవ్వూరు, సెప్టెంబరు 25 : ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్ట ప్రకారం దళితుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని బాబూజగ్జీవన్‌రామ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెనుమాక జయరాజు డిమాండ్ చేశారు. బుధవారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జయరాజు మాట్లాడుతూ ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని, కోనేరు రంగారావు సిఫార్సులు అమలు చేయాలన్నారు. ఎస్సీఎస్టీ అత్యాచార చట్టాన్ని పకడ్బందీగా అమలుపర్చాలన్నారు. వసతిగృహాలలో మౌళిక సదుపాయాలు కల్పనకు నిదులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.దాసు, సీహెచ్. చంద్రరావు, ఎస్. పుల్లయ్య, మంగరాజు, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నారాయణస్వామికి విశేష పూజలు



నిడదవోలు, సెప్టెంబరు 25: నిడదవోలు మండలం మునిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనారాయణస్వామి సన్నిధిలో బుధవారం విశేష పూజలు నిర్వహిం చారు. ప్రతి బుధవారం 11 ప్రదిక్షణలు 7 వారాలు కార్యక్రమంలో భాగంగా భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఉదయం నుంచి విశేష పూజల్లో పాల్గొన్న భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

'సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి'



సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబుకు వినతిపత్రం అందిస్తున్న సెక్యూరిటీ గార్డులు

నిడదవోలు, సెప్టెంబరు 25: నిడదవోలు పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న వారికి సంస్థ 5 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తమను ఆదుకోవాలంటూ బుధవారం నిడదవోలు పట్టణంలో సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబుకు సెక్యూరిటీ గార్డులు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన సీపీఎం నాయకుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ రాయల్ సెక్యూరిటీ సంస్థ టిడ్కో గృహాలవద్ద విధులు నిర్వహిస్తున్న గార్డులకు తక్షణం ఐదునెలల జీతం ఇవ్వకపోతే ఆ సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని అన్నారు. తమకు జీతాలు ఇవ్వడం లేదనే విషయాన్ని కార్మికశాఖకు అధికార్లకు తెలియచేసినందుకు సెక్యూరిటీ సంస్థ వీరిని ఇబ్బందులకు గురిచేస్తుందని, తక్షణం వారి సమస్యను పరిష్కరించకపోతే సీపీఎం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డులు మగ్గం వీర రాఘవులు, జె.కృష్ణమూర్తి, బి.కోటేశ్వరరావు, ఉసురుమర్తి సీతయ్య పాల్గొన్నారు.

ఉచిత బస్సు పాస్‌లు పంపిణీ



ఉచిత బస్సు పాస్‌లతో విద్యార్థులు

నల్లజర్ల, సెప్టెంబరు 25 : నల్లజర్ల మండలం దూబచర్ల హైస్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు అందించారు. ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో పీఆర్వో విజయకుమార్ బుధవారం దూబచర్ల హైస్కూల్‌కి వచ్చి 130 మంది విద్యార్థి, విద్యార్థినిలకు బస్సు పాస్‌లు,ఐడికార్డులు దాత రాజా జువెలర్స్ అధినేత గాదె వల్లయ్య రాజా చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితంగా అందించారు. బస్సులకు అయ్యే ఖర్చును గాదె వల్లయ్య ఆర్టీసీ అధికారికి చెల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.బాలయ్య, టీడీపీ జిల్లా కార్యదర్శి కూచిపూడి ఉదయభాస్కర్, కొండేటి రాజేష్, ఉపాధ్యాయులు బొండాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం అందజేత

దేవరపల్లి, సెప్టెంబరు 25: ఆపదలో ఉన్నవారికి జనసేనపార్టీ అండగా ఉంటుందని గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ సువర్ణరాజు అన్నారు. దేవరపల్లి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త లింగాల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందటంతో బుధవారం శ్రీనివాస్ కుటుంబానికి రూ.20వేలు ఆర్థిక సహాయంతోపాటు 4బస్తాల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కంబాల సత్తిబా బు, చప్పటి శివనాగప్రసాద్, కొండపల్లి రమేష్, దాసరి శేషారావు, మా ధవరపు వెంకటేశ్వరరావు, సూరిశెట్టి బాలు పాల్గొన్నారు.

28న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కొవ్వూరు, సెప్టెంబరు 25: కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి. నాగేంద్రకుమార్ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు చైర్‌పర్సన్ బావన రత్నకుమారి అధ్యక్షతన జరిగే సమావేశంలో పట్టణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి అంశాలపై చర్చిస్తామన్నారు. ఈ సమావేశానికి 23 వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సంబంధిత ప్రభుత్వశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉంది

• ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్

ఉండ్రాజవరం, సెప్టెంబరు 25: కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మండలంలోని సత్యవాడలో బుధవారం కూటమి ప్రభుత్వ పాలన 100 రోజులు పూర్తయిన సందర్భంగా జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీల్లో పింఛన్లు పెంపు కార్యక్రమం వెంటనే చేపట్టినట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో పింఛన్లు దఫదఫాలుగా పెంచిందని, కూటమి ప్రభుత్వం వెంటనే పెంచి పేదలను ఆదుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా మహిళలకు సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. వందరోజుల పాలన పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు వేగంగా జరుగుతాయని మంత్రి వివరించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని మరలా ప్రగతిపథంలోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆయనకు అండగా ఉండాలని కోరారు. ఇదిమంచి ప్రభుత్వం పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక హైస్కూలును సందర్శించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంత కార్యక్రమం మంత్రి దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే శేషారావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, టీడీపీ, జనసేన, బీజేపీనాయకులు,కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉండ్రాజవరం: సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్, మాజీ ఎమ్మెల్యే శేషారావు



చాగల్లు: దారవరంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



జగన్నాథపురంలో ఎరువులు రైతులకు అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

పౌష్టికాహార పంపిణీతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం

గోపాలపురం : పౌష్టికాహార పంపిణీతోనే ఆరోగ్యకర మైన సమాజ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జగన్నా థపురంలో ఎరువుల గోదాము ప్రారంభించి ఎరువులు విక్రయించారు. అనంతరం సంజీవపురం, రేగులకుంట, నందిగూడెం, బుచ్చయ్యపేట, గుడ్డిగూడెం, కొవ్వూరుపాడు, రామపాలెం, హుకుంపేట, గంగోలు, గోపవరం, రాజంపాలెం, దొండపూడి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన బుధవారం భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సారవంతమైన నేల, సమృద్ధికరమైన నీరు ఎక్కడ ఉంటుందో రైతు అక్కడ వ్యవసాయం సాగిస్తాడని అన్నారు. భూమిని నమ్ముకుని తాను రేయింబవళ్ళు కష్టపడుతూ సమాజానికి పట్టెడు అన్నంపెట్టే రైతన్నకు టీడీపీ ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని సమపాలనలో నడిపిస్తూ నియోజకవర్గంలో రైతాంగానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. మార్కెట్‌లో దొరికే యూరియాను రైతుకు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశంతో యూరియా బస్తా 2001కుగానూ రూ.1710 ప్రభుత్వం సబ్సిడీరూపంలో భరించి రూ.290కే రైతుకు యూరియా అందిస్తామన్నారు. ప్రభుత్వం ఉంచితంగా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందిం చవచ్చని ముఖ్యంగా మాతా శిశు మరణాలు పూర్తిగా తగ్గించటం రక్తహీనతలేని సమాజాన్ని రూపొందించుకోవడం కోసం అంగన్వాడీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రొంగల సత్య నారాయణ, కార్యదర్శి వడ్లమూడి రమేష్, మండల బీసీసెల్ అధ్యక్షుడు వేముల నాగరాజు, విష్ణుకుమార్‌రాజు, నియోజకవర్గ మహిళా అధ్య క్షురాలు కాకర్ల రామతులసి, హోతా రాజాబాబు, ముత్యాల రాయుడు, ఎంపీడీఓ ఆర్.శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుకు కృషి చేస్తున్న ప్రభుత్వం

చాగల్లు : ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పక అమలు చేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. దారవరంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమంను ప్రారంభించారు. గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళలు స్వయంసహాయ బృందాల వారికి కొత్తగా మం జూరైన రుణాలకు సంబంధించి రూ.50లక్షలు చెక్కును ఆయన అందజేశారు. విశ్వకర్మ యోజన పథకంలో శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కూటమి హామీ మేరకు పెన్షన్‌లు పెంచారని, డీఎస్సీ నోటిఫికేషన్, ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటివి చేశామన్నారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని విధాలుగాను ఆదుకుందని చెప్పారు. దీపావళి నుంచి ఉచితంగా మూడు గ్యాస్ బండలు కార్యక్రమం ప్రారంభించడానికి సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, టీడీపీ నాయకులు ఆళ్ళ హరిబాబు, నాదెళ్ళ శ్రీరామ్, బొడ్డు రాజు, బొల్లిన శివనాగేంద్ర, మద్దిపాటి వీరరాఘవులు, కోడూరి కాశిగంగాధరరావు, సుంకవల్లి రమేష్, తాళ్ళూరి శ్రీనివాసరావు, కాంట్రిగ హరికృష్ణ బొడ్డు కేశవకుమార్ పాల్గొన్నారు. వివిధ శాఖల మం డల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిడదవోలులో ఇది మంచి ప్రభుత్వం

నిడదవోలు: కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కృషిచేసే ప్రభుత్వమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రజలందరిచేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకొంటున్న ప్రభుత్వం అన్నారు. నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించిన ప్రభుత్వమన్నారు. త్వరలో దీపావళి నుంచి ఉచిత ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్‌ను ప్రజల ఆమోదంతో అంటిం చారు. కార్యక్రమంలో తిరుపతి సత్యనారాయణ, దొడ్డి రామారావు తదితర్లు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని బల్లిపాడు గ్రామంలో ఇంటింటికీ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కూటమి నాయకులు మద్దుకూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న మంచి ప్రభు త్వం గురించి ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ పోస్టర్లను, కరపత్రా లను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దుగ్గిరాల జగదీష్, ఉప్పులూరి రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొవ్వూరు: ధర్మవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

కొవ్వూరు, సెప్టెంబర్ 25 : అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు కొవ్వూరు మండల వ్యవసాయాధికారి ఎ.గంగధర్ తెలిపారు. కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ వ్యవసాయ పనిముట్లు, బరకాలు, స్ప్రేయర్లు రాయితీపై అందించాలని అధికారులను కోరారు. వ్యవసాయాధికారి గంగాధర్ మాట్లాడుతూ మండలంలోని 14 రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కామన్‌రకం ధాన్యం క్వింటాకు రూ.2300 చెల్లిస్తామన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో గోనె సంచులు సిద్ధం చేసుకోవాలన్నారు. ఉద్యానవన శాఖాధికారి సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ టిష్యూకల్చర్ అరటి సాగు చేసే రైతులకు టిష్యూకల్చర్ అరటి మొక్కలను రాయితీపై అందిస్తామన్నారు. అదేవిధంగా రైతులకు స్ప్రింక్లర్లు, స్ప్రేయర్లు రాయితీపై అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు, వ్యవసాయ అనుభంద శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండల కేంద్రమైన తాళ్లపూడి, కుకునూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఏవో రుచిత మా ట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో కనిపించే ఎండుతెగులు, మాడు తెగులు, సుడి దోమను నివారించేందుకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. రైతులకు జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ గురించి భీష్మాంబ తెలిపారు. వెటర్నరీ డాక్టర్ బాలాజీ పాడి పశువులకు సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయ సహాయకులు, ఏపీసీఎంఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పురుగుమందులు పిచికారీపై అవగాహన

చాగల్లు: మండలంలోని మార్కొండపాడు, దారవరంలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె. వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని సాధించేలా రైతులు శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వెటర్నరీ అసిస్టెంట్ యు.ముఖేష్ మాట్లాడుతూ పాడి పశువులు పెంచే రైతులు గోకులం పథకంలో షెడ్డుల నిర్మాణానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం ఇస్తుందని చెప్పారు. సబ్సిడీపై గడ్డికోసే యంత్రాలు పశు కిసాన్‌కార్డులు వంటి పథకాలు గురించి వివరించారు. ఈకార్యక్రమం లో ఉద్యానశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెరవలి: రైతులకు అవసరమైన స్ప్రేయర్‌లు, బరకాలు సబ్సిడీపై ఇవ్వాలని పలువురు రైతులు కోరారు. పొలం పిలుస్తుంది కార్యక్ర మంలో భాగంగా అజ్జరం, అన్నవరప్పాడులో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి మేరీ కిరన్ రైతులకు అవసరమైన పలు సూచనలు చేశారు. వరి పైరుపై కాండం తొలుచు పురుగు గమనించామని దీని నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందు ఎకరానికి 400 గ్రాములు పిచికారీ చేయాలన్నారు. పశు వైద్యులు డాక్టర్ చరణ్, డాక్టర్ సల్మా, వర్షాకాలంలో పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఫిషరీష్ తరుపున సౌందర్య, ఏఈవోలు మానరమ్మ, శ్రావణి, రవి పాల్గొన్నారు.

రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఉండ్రాజవరం: రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి ఎం.విశ్వాసరావు చెప్పారు. మండలంలోని పాలంగి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులకు సూచనలు చేశారు. వరిపై చీడపీడల నివారణకు అధికారుల సలహాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, గ్రామసర్పంచ్ బొక్కా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎమ్‌డీ హసన్‌జాని, సొసైటీ సెక్రటరీ విష్ణుమూర్తి, వార్డు సభ్యులు, నాయకులు ఇ. ఉదయకుమార్, వి. ఫణీ, పి. శరత్‌బాబు, రైతులు పాల్గొన్నారు.



శాంతి హోమం నిర్వహిస్తున్న వేద పండితులు పాల్గొన్న భక్తులు

తాళ్లపూడిలో శాంతి హోమం

తాళ్లపూడి, సెప్టెంబరు 25 : పవిత్రమైన తిరుపతి లడ్డూ ప్రసాదం కలుషితమైందన్న నేపథ్యంలో ఆవేదన వ్యక్తంచేస్తూ ప్రాయశ్చిత్త కార్యక్రమంలో భాగంగా ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో తాళ్లపూడిలో ఉన్న రాజ్యలక్ష్మీదేవి ఆలయంలో గోవర్ధనం మదన గోపాలాచార్యులు, చక్రవర్తిలచే బుధవారం లక్ష్మీనారాయణుల శాంతి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు సామూహిక విష్ణు పురాణం నిర్వహించారు. ఈ శాంతి హోమంలో అడ్డా శ్రీరామమోహన్, బొర్రా శ్రీరామమూర్తి, దుర్గా ప్రసాద్, రాజు, పార్థశారధి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బుర్రిలంకలో చిరుత కదలికలు

• అటవీశాఖ అధికారులను ఆరా తీసిన మంత్రి దుర్గేష్



పులి సంచారంపై అధికారులతో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

కడియం, సెప్టెంబరు 25: కడియంలో చిరుతపులి సంచారంపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం కడియం వచ్చిన మంత్రి దుర్గేష్ అటవీశాఖ అధికారులను ఆరా తీశారు. పులి సంచారంపై వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు భయాందోళనలు లేకుండా చూడాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. చిరుతపులి తిరుమలశెట్టి భాస్కరరావు అనే రైతు నర్సరీ నుంచి చెక్కపల్లి సత్తియ్య చేను వైపు చిరుతపుల్లి వెళ్లినట్లు పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించారు.

ట్రాప్ కెమేరాల ఏర్పాటు

చిరుతపులి కదలికలను గుర్తించడానికి ట్రాప్ కెమేరాలు, సీసీ కెమేరాలు అమర్చినట్లు జిల్లా అటవీశాఖ అధికారి ఎస్.భరణి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం కడియం నుంచి వీరవరం వెళ్లే రోడ్డులో దోసాలమ్మకాలనీ దగ్గరలో ఉన్న ఎస్ఎస్‌టీసీ నర్సరీలో చిరుతపులి పాదముద్రలు గుర్తించామన్నారు. ఆ చిరుతపులి పాదముద్రలు దివాన్‌చెరువు అటవీప్రాంతంలో తిరిగిన చిరుతపులి పాదముద్రలతో సరిపోయాయన్నారు. అర్ధరాత్రి నుంచి కురిసిన వర్షం కారణంగా పాదముద్రలు ఆనవాళ్లు పోయాయన్నారు. గతంలో వరదల సమయంలో గోదావరి మీదుగా వచ్చినట్లు భావిస్తున్నట్లు ఈ చిరుతపులి బుర్రిలంక సమీపంలో గోదావరి లంకల్లో జింకలు ఉండటంతో అటువైపుగా వెళుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. చిరుతపులి కదలికలను గుర్తించడానికి సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. పాదముద్రలు తీసుకుని కెమేరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కడియం నర్సరీ అసోసియేషన్‌తో సమావేశం

అటవీశాఖ అధికారులు నర్సరీ అసోసియేషన్‌తో సమావేశం అయ్యారు. నర్సరీ సంఘం అధ్యక్షుడు మల్లు పోలరాజు, కార్యవర్గ సభ్యులతో మాట్లాడారు. నర్సరీల్లో పనిచేసే కార్మికులు ముగ్గురు నలుగురు కలిసి వెళ్లాలన్నారు. కర్ర చేత పట్టుకుని మంచి వెలుతురు వచ్చే లైటు పట్టుకుని ఉండాలన్నారు. ఇరుకుషెడ్‌లు ఉన్న నర్సరీ రైతులు ముందుగా మంచి కాంతి ఉండే లైటుతో అంతా పరిశీలించి తరువాత మాత్రమే షెడ్డు తాళం తీయాలని సూచించారు. నర్సరీలో పనిచేసే కార్మికులు అంతా ముందుగా నర్సరీ అంతా తిరిగి, చెట్లు పరిశీలించి తరువాత మాత్రమే పనులు చేయాలన్నారు. నర్సరీలో అసత్య ప్రచారాలు చేసి భయభ్రాంతులకు గురి చేయవద్దన్నారు. అటువంటి ప్రచారాలు చేసిన వారిపై పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.

డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు

కొవ్వూరు, సెప్టెంబరు 25: చాకు చూపించి డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించిన వ్యక్తిపై మహిళ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం కొవ్వూరు సత్యవతినగర్‌లో నివాసం ఉంటున్న రేకపల్లి సంధ్యాదేవి చెల్లెలు వనజకు 14 సంవత్సరాల క్రితం పి.గన్నవరంకు చెందిన సాధనాల కొండలరావుతో వివాహం జరిగింది. వివాహం అనంతరం కొండలరావుకు ఇరిగేషన్ ఏఈగా ఉద్యోగం వచ్చింది. ధవళేశ్వరంలో పనిచేస్తున్న సమయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడి సస్పెండ్ అయ్యాడు. అప్పటి నుంచి భార్యను బాధపెట్టడంతో పిల్లలను తీసుకుని భర్తను విడిచి కాకినాడ పుట్టింటికి వెళ్లిపోయింది. కొండలరావు అప్పుడప్పుడు కాకినాడ వెళ్లి తన భార్యను, కటుంబ సభ్యులను బెదిరించేవాడు. ఆదేవిధంగా కొవ్వూరు సత్యవతినగర్‌లో ఉంటున్న వదిన సంధ్యాదేవి ఇంటికి అర్ధరాత్రి సమయంలో వచ్చి భయాభ్రాంతులకు గురిచేసేవాడు. వాహనాలు ధ్వంసం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు కొండలరావు సంధ్యాదేవి ఇంటి గోడదూకి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి చాకు చూపించి రూ.10 వేలు ఇవ్వాలని, లేనిచో చంపేస్తానని బెదిరించడంతో భయపడి తన వద్ద ఉన్న రూ. 5వేలు ఇచ్చింది. ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ దుర్భాషలాడుతూ అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కొండలరావు నుంచి తన కుటుంబానికి రక్షణ కల్పించాలని సంధ్యాదేవి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

లడ్డూను కల్తీ చేసిన దోషులపై సమగ్ర విచారణ చేపట్టాలి

నల్లజర్ల, సెప్టెంబరు 25 : పవిత్రమైన తిరుపతి దేవస్థానం లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో జంతుకొవ్వుతో కల్తీ చేసిన దోషులపై సమగ్ర విచారణచేసి అందుకు బాధ్యులైన మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డిలను అరెస్ట్ చేయాలని నల్లజర్లలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. బుధవారం నల్లజర్ల సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం నల్లజర్ల పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కందుల రవి, మాధవరావు మాట్లాడుతూ కల్తీ నెయ్యికి పాల్పడిన వారందరినీ గుర్తించాలన్నారు. సనాతన ధర్మం రక్షించేందుకు హిందువులు అంతా రోడెక్కాలని పేర్కొన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతినే విధంగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో చెల్లు పెద్దరామన్న, ఉన్నమట్ల సత్య, నందమూరి రామకృష్ణ, చెల్లు దానరావు, ప్రతిపాటి రాంబాబు, సవలం రామకృష్ణ, మయాలేడి తాతారావు, నాగప్రసాద్, మండ సురేష్, గుంటుముక్కల రామకృష్ణకోయ్యలమూడి నాగార్జున, వెల్లంకి రాఘవ పాల్గొన్నారు

మందు బాబులకు నెలవుగా బస్ షెల్టర్



సీసా పెంకులు, పడేసిన వాటర్ గ్లాసులతో ఉన్న బస్ షెల్టర్

తాళ్లపూడి, సెప్టెంబరు 25: మండలంలోని తాడిపూడి గ్రామంలోని ఏటిగట్టుపైగల రామాలయంవద్ద ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్ ఆకతాయిలకు అడ్డాగా తయారైందని పగటి సమయంలో బస్ షెల్టర్ రాత్రిళ్లు మందు బాబులకు నెలవుగా మా రిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం బస్ కోసం వచ్చిన ప్రయాణికులకు బస్ షెల్టర్‌లో పగిలిన సీసాలు, తాగి పడేసిన గ్లాసులు దర్శనమిచ్చాయి. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ఇల్లు మంజూరై బిల్లులు రాని గృహాల పరిశీలన

పెరవలి, సెప్టెంబరు 25: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ ఆవాస యోజన పథకంలో భాగంగా ఇల్లు మంజూరై ఇంకా బిల్లులు రాని గృహాలను అధికారులు పరిశీలించారు. ఉసులుమర్రులో బుధవా రం ఈ విధంగా 28 మందికి చెందిన ఇల్లులకు బిల్లులు రాకుండా అసంపూర్తి నిర్మాణాలతో ఉన్నాయని గుర్తించారు. ఈ సందర్భంగా వారి బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకుని వారికి మిగిలిన బకాయి సొమ్ములు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో హౌసి ంగ్ అధికారి జోగారావుతో పాటుగ్రామ కూటమి పార్టీల నాయకులు పి.శ్రీనివాస్, తులా చినబాబు, ముత్యాల దినేష్, భద్రరావు పాల్గొన్నారు.